ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126
Reg. H. 309

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఉదయం *

సంపుటి 11 : సంచిక 121 * సికిందరాబాద్ 2—2—1971 మంగళవారం * 6 పేజీలు : 13 పైసలు

అజంతా సుగంధపు పౌడర్ అజంతా 501
అతిరుచికరమైనది ఒక్కసారి వాడండి
(MFG) The AJANTHA NUT CO. Rahim Pura, HYDERABAD-6 (AP)
జిల్లాలలో ఏజంట్లు కావలెను

భారత దేశమందే గాక విదేశీ మన్నలు పొందిన మా శారదా ఆభరణములు ధరించండి
శారదా గోల్డు కవరింగ్ వర్కు

బలవంతంగా మళ్లించిన విమానం ప్రయాణీకులు రోడ్డు మార్గాన తిరిగిరాక

దుండగులకు రాజకీయ ఆశ్రయం ఇచ్చినందుకు పాకిస్తాన్‌కు నిరసన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 1 (యు ఎన్ ఐ)

సాయుధులైన ఇద్దరు వ్యక్తులు పైలట్‌కు తుపాకి గురిపెట్టి బలవంతంగా లాహోర్‌కు మళ్లించుకొని వెళ్లిన విమానంలోని సిబ్బంది నలుగురు, ప్రయాణికులు 26మంది మొత్తం ముప్పైమంది భారతీయులు 48 గంటలసేపు అక్కడ గడిపిన తరువాత నేడు స్వదేశానికి తిరిగి వచ్చారు

భారత ప్రయాణికులను విమానం సిబ్బందిని విడుదలచేయడానికంటూ పాకిస్తాన్ పైలైట్ ప్రయాణస్థుల విధించిన వరతులను భారత ప్రభుత్వం తోసిపుచ్చినది

విమానాన్ని బలవంతంగా మళ్లించుకొని వెళ్లిన దుండగులు ఇద్దరికి పాకిస్తాన్‌లో రాజకీయ ఆశ్రయం ఇవ్వడంపట్ల భారత ప్రభుత్వం నేడు పాక్ ప్రభుత్వానికి తీవ్ర నిరసన తెలియజేసినది

భారతభూమానాన్ని బలవంతంగా మళ్లించుకొని వెళ్లడంలో పాకిస్తాన్ ప్రభుత్వం 'దుష్టపాత పట్ల నిరసనగా నేడు ఢిల్లీలో పాకిస్తాన్ హైకమీషనర్ కార్యాలయం ఎదుట బురఖాలు ధరించిన ఐదు వందల మంది ముస్లిమ్ మహిళలు నిరసన ప్రదర్శన జరిపారు ప్రదర్శకులు గంటసేపు పాకిస్తాన్ వ్యతిరేక ప్రదర్శన జరిపారు బేగం హమీదాబాదీ, బేగంజహాన్ ఆరా ప్రదర్శనకు నాయకత్వం వహించారు

లాహోర్‌లో అరబేతిలో ప్రాణం పెట్టుకొని 48 గంటలు గడిపిన తరువాత ఈ ముప్పైమంది భారతీయులు రోడ్డు మార్గాన బయలేర్పి సరిహద్దులుదాటి నేటి సాయంత్రానికి అమృతసర్ చేరుకున్నారు నేటిమధ్యాహ్నము మూడు గంటల పది నిముషాలకు హుసేనివాలావద్ద పాకిస్తాన్ సరిహద్దును దాటి భారతభూభాగంలోకి వచ్చేశారు

ఈ ప్రయాణికులను తీసుకొని రావడానికై విమానం వంపడానికి అనుమతి లభించడంలో ఆలస్యమయినందున వారిని భూమార్గాన తీసుకొని వచ్చారు ప్రయాణికులను సిబ్బందిని వంపించడానికి వెంటనే చర్యలు గైకొనాలని విదేశాంగ మంత్రి స్వరణ్ సింగ్ పౌర విమానయాన శాఖ మంత్రి కరణ్‌సింగ్ పాకిస్తాన్ ప్రభుత్వానికి అంతకు ముందు విజ్ఞప్తి చేసారు

ఈ విమానంలోనే ప్రయాణం చేసిన శ్రీ నగర్ మిడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ నసీర్ అహ్మద్‌షా నేటి సాయంత్రం ఇక్కడికి తిరిగివచ్చిన తరువాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ విమానం లాహోర్‌లో దించడానికి పైలట్‌ను ఈ సాయుధ దుండగులు అనుమతించడానికి ముందు దాదాపు గంటసేపు ఈ విమానం పాకిస్తాన్ భూభాగంలో వివిధ పట్టణాలపై ఎగురుతూ ఉన్నదనీ విమానంలోఇంధనం అయిపోయిందని ఇంకా కొంత సేపు ఇలాగే సాగితే ఇంజన్ ఆగి విమానంకూలిపోయే ప్రమాదంఉన్నదని పైలట్ చెప్పిన తరువాతనే లాహోర్ విమానాశ్రయంలో దిగడానికి ఈ దుండగులు అనుమతించారు

హైదరాబాద్‌నుండి బి.కె.డి. అభ్యర్థిగా వందేమాతరం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (యు ఎన్ ఐ)

హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గం నుండి బి కె డి అభ్యర్థిగా శ్రీ వందేమాతరం రామచంద్రరావు పోటీ చేస్తారు

వివిధ రాష్ట్రాల నుండి 25 మంది అభ్యర్థులను ఎంపిక చేస్తూ బి కె డి నేడు విడుదల చేసిన జాబితాలో ఆయన పేరు ప్రకటించారు

మహారాష్ట్రలోని కొలాబా నియోజక వర్గం నుండి శ్రీ డి కె. కుంతే పోటీ చేస్తారు

సికింద్రాబాద్ నుండి విద్యార్థి నాయకుడు గౌరీశంకర్ పోటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 1

సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుండి విద్యార్థినాయకుడు శ్రీ టి డి గౌరీశంకరు అభ్యర్థిత్వాన్ని నిర్ణయిస్తూ ఇక్కడ జరిగిన విద్యార్థుల సమావేశంలో నిర్ణయించారు

శ్రీ శ్యామరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బార్ కౌన్సిల్ కొలాలం ప్రాంతాలలోని విద్యార్థులు కూడా హాజరైనట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు

ఇద్దరు మైసూర్ మంత్రుల రాజీనామాలు ఆమోదం

బెంగుళూరు, ఫిబ్రవరి 1 (పి టి ఐ)

మైసూర్ మంత్రులు మహ్మదలి, పుట్టస్వామి రాజీనామాలను గవర్నర్ ధర్మవీర నేడు ఆమోదించారు

వీరి రాజీనామా లేఖలను ఆమోదించవలసినదిగా ముఖ్యమంత్రి నిన్న గవర్నర్‌కు సిఫారసు చేశారు

గవర్నర్ నేటి ఉదయం బొంబాయి నుండి తిరిగి వచ్చారు రాగానే వారి ఇద్దరి రాజీనామాలను ఆమోదించారు

ఫెర్నాండెజ్‌పై పోటికి కుట్ర చేశారన్న ఆరోపణ ఖండన

స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ సి కూపర్ ప్రకటన

బొంబాయి ఫిబ్రవరి 1 (యు ఎస్ ఐ)

సంయుక్త సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, శ్రీ జార్జిఫెర్నాండేజ్‌కు వ్యతిరేకంగా దక్షిణ బొంబాయి నియోజక వర్గంలో ఎవరినైనా పోటీ పెట్టడానికి వివిధ కాంగ్రెసు అగ్రనాయకులతో కలిసి స్వతంత్ర పార్టీ కుట్రపన్నుతున్నదని వచ్చిన వార్తలను స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్ సి కూపర్ నేడు ఖండించారు

ఈ కాన్యబొంబాయిలో జనరల్ కరియప్పను తమ పార్టి సమర్థించనున్నట్లు వచ్చిన వార్తను కూడా ఆయన ఖండించారు

తూర్పుజర్మనీతో త్వరలో చిలీ దౌత్య సంబంధాలు

శాంటియాగో ఫిబ్రవరి 1 (యు ఎన్ ఐ)

చిలీ-తూర్పు జర్మనీలు త్వరలోనే దౌత్య సంబంధాలు నెలకొల్పుకుంటాయని అధికారికంగా తెలిసింది

చంద్రమండలాభిముఖంగా 'అపోలో-14' పయనం

వ్యోమనౌకలను సంధించడంలో తొలుత ఎదురైన అవరోధాల అధిగమనం

స్పేస్ సెంటర్ హౌస్టన్ ఫిబ్రవరి 1 (ఎ పి)

'అపోలో-14' వ్యోమ నౌకతో ఈ రోజు భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున భూమికక్ష్య నుండి రోదసీ కుహరంలోకి ప్రవేశించిన అమెరికన్ చంద్రయాత్రికత్రయం "చంద్రనౌక"ను 'కమాండ్ మాడ్యూల్"తో అనుసంధించడానికి సంబంధించిన అవరోధాన్ని అధిగమించి ఇప్పుడు చంద్రమండలాభిముఖంగా పయనమై వెడుతున్నారు

చంద్ర నౌకను అనుసంధించే ప్రయత్నంలో అవరోధాన్ని ఎదుర్కోవలసి వచ్చినప్పటికీ, ఏ సమయంలోనూ చంద్రగాములకు ప్రమాదం ఏర్పడలేదు

రెండు నౌకావిభాగాలను అనుసంధించే ప్రయత్నం ఎందుకు విఫలమైనదో తెలుసుకోడానికి వ్యోమగాములు - అలెన్ బి షెపర్డ్ ఎడ్గార్ డి మిచెల్ స్టువర్ట్ రూసా, చంద్రమండలంపైపు పయనిస్తూనే గంటసేపు తీవ్ర ప్రయత్నం చేసారు అనుసంధానించడానికి చంద్రుడు, భూమిపై నుండి తెలుసుకొనే ప్రయత్నంలో వ్యోమగాములు తిరిగి అదేవిధంగా విఫలమయ్యే పట్టు చేయడానికి కూడా ప్రయత్నించారు అప్పటికే చమురు నింపివేసినట్లు

చంద్ర మండలంపై దిగే నౌకను, చంద్రమండలం చుట్టూ పరిభ్రమిస్తుండే నౌకను అనుసంధించడానికి కొన్ని కొక్కెములవంటి సాధనాలు ఉంటాయి ఈ కొక్కెములు లేక గడియలు అన్నివిగిస్తేనే "అపోలో-14" కార్యక్రమం అంతా అనుకొన్నట్లుగా జరుగుతుంది

రెండు నౌకావిభాగాలను అనుసంధించే కొక్కెములలో మూడు పనిచేయలేదని వ్యోమగాముల కంట్రోల్ కేంద్రానికి తెలియజేశారు

అపోలో నౌక కక్ష్యలో ప్రవేశించిన కొద్ది సేపటికి ఆ నౌకను రోదసీలోకి తెచ్చిన శాటర్న్ రాకెట్ మూడవ దశ విభాగాన్ని నౌకనుండి విడదీసి చంద్రమండలాభిముఖంగా పయనింపజేశారు

ఈ రాకెట్ విభాగం చంద్రమండలంపై పతనమై చంద్ర ప్రకంపనాలను సృష్టిస్తుంది ఈ రాకెట్ భాగం 10 టన్నుల ధైనమైటుకు సమానమైన శక్తితో 3700 మైళ్ల వేగంతో చంద్రమండలంపై పడుతుంది.

అధికార కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఉమాశంకర దీక్షిత్

న్యూఢిల్లీ ఫిబ్రవరి 1 (పి టి ఐ)

అధికార కాంగ్రెస్ కార్యవర్గం సభ్యుడు శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌ను అధికార కాంగ్రెసు కార్యవర్గం సభ్యుడుగా నియమించినట్లు నేడు ప్రకటించారు

లోక్‌సభకు ప్రముఖ కేరళ జర్నలిస్టు పోటీ

తిరువేంద్రం ఫిబ్రవరి 1 (యు ఎన్ ఐ)

కేరళ అంబలపుజా లోక్‌సభ నియోజక వర్గం నుండి రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ అభ్యర్థిగా ప్రముఖజర్నలిస్టు శ్రీ కె బాలకృష్ణన్ పోటీ చేస్తారు

రద్దయినలోక్‌సభలోసభ్యులు శ్రీ సుశీల్ గోపాలన్‌తో ఆయన పోటీ చేస్తారు

నెల్లూరులో హోటళ్ళ వద్ద విద్యార్థుల ప్రదర్శనలు

నెల్లూరు ఫిబ్రవరి 1 (పి టి ఐ)

నెల్లూరు హోటళ్ళలో తిమ్మబండారాలు ధరలు పెంచడం పట్ల నిరసనగా విద్యార్థులు నేడు సానిక హోటళ్ళ ముందు ప్రదర్శనలు చేసారు

లోక్‌సభ అర్ధాంతర ఎన్నికలకు రాష్ట్రంలో నామినేషన్లు ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1

రాష్ట్రంలో లోక్‌సభ అర్ధాంతర ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చెయ్యడానికి ఇంకా వారం రోజులు మాత్రమే మిగిలి ఉన్నవి నేడు ఉదయం నుండి నామినేషన్లు దాఖలు చేసుకోవడం ప్రారంభం అయినది

నేడు ఈ విషయాన్ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ ఎస్ ఏ ఖాదర్ విలేకరులకు చెప్పారు ఎన్నికల నిర్వహణకు మొత్తం 1—0 లక్షల మందిని నియోగించారు గత సాధారణ ఎన్నికలలో రాష్ట్రంలో మొత్తం 24వెల పోలింగ్ కేంద్రాలు మాత్రమే ఉండేవి ఇప్పుడు వీటి సంఖ్య రెండు వేలకు పెరుగుతుంది ప్రతి కేంద్రంలో నలుగురు అధికారులు ఉంటారు మొత్తం ఎన్నికల సిబ్బంది సంఖ్యకు పది శాతం మంది అదనంగా రిజర్వులో ఉంటారు అవసరమైన చోటికి వీరిని హుటాహుటిగా పంపిస్తారు

ప్రతి పోలింగ్ స్టేషనులో ఎనిమిది వందల ఓట్లు ఉంటాయి ఏ ఓటరు రెండు కిలో మీటర్లకన్నా ఎక్కువదూరం నడవ వలసి రాకుండా పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేశారు

ఈసారి రాష్ట్రంలో మొత్తం వోటర్ల సంఖ్య 22వ లక్షల దాకా ఉండగలదని శ్రీ ఖాదర్ అన్నారు ఇదివరకటికన్నా ఇది పదికోటు లక్షలు అధికం

రాష్ట్రంలో ఎన్నికల కార్యక్రమం ఇలా ఉంటుంది —

నామినేషన్లు దాఖలు చేసే ఆఖరు తేదీ	ఫిబ్రవరి-3
స్క్రూటినీ	ఫిబ్రవరి-9
ఉపసంహరణల ఆఖరు తేదీ	ఫిబ్రవరి—11
పోలింగు	మార్చి—5

వోట లెక్కింపు మార్చి 10 ఉదయం ప్రారంభం కాగలదని ఆయన చెప్పారు

వరంగల్ కోటలో ఔరంగజేబునాటి నాణేలు లభ్యం

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్, ఫిబ్రవరి 1

ఔరంగజేబు నాటి నెండి నాణేలు వరంగల్ కోట ప్రాంతంలో లభించాయి

గతవారం ఇల్లుకట్టడానికి ఒక వ్యక్తి పునాదులు తీస్తుండగా సుమారు 20 వేండి నాణేలు లభించినవి నాణేలకు ఇరువైపులా షాహమొహమ్మద్ గుర్తు చెక్కి ఉన్నది

సమాచారం అందగానే సెంట్రల్ క్రైం పోలీసులు అక్కడికి వెళ్ళి నాణేలను స్వాధీనం చేసుకున్నారు ఒక్కొక్క నాణెం బరువు ఒకటిన్నర తులం ఉన్నది ఇవి ఆరు వందల సంవత్సరాల నాటివని భావిస్తున్నారు

తానీషా కాలంలోనో, లేదా నిజాం వంశంలోని తొలినుల్తానులలోనో షాహ మహమ్మద్ ఉండేవారని చరిత్ర పరిశోధకులు భావిస్తున్నారు ఈ నివేదికను వరంగల్ కలెక్టరు వద్ద జమ చేశారు

రఘురామయ్య నామినేషన్ దాఖలు

గుంటూరు, ఫిబ్రవరి 1 (పి టి ఐ)

గుంటూరు నియోజకవర్గం నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ కె రఘురామయ్య నేడు నామినేషన్ పత్రాలు దాఖలు చేసారు

ఆంధ్రప్రాంతంలో అధికార కాంగ్రెస్‌కు సి.పి.ఐకి పొత్తు కుదరని స్థితి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 1

లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్లు వేయడానికి వారం రోజులు మాత్రమే ఉన్నప్పటికి అధికార కాంగ్రెస్ హైదరాబాదు, సికింద్రాబాదు నిద్దిపేట నియోజక వర్గాలలో అభ్యర్థులను నిలబెట్టడమా నిలబెట్టకపోవడమా అని ఒక నిర్ణయానికి రాలేదు

సికింద్రాబాదు నియోజక వర్గానికి మాత్రం పార్టి అభ్యర్థిని పెట్టాలని ఒత్తిడి వస్తున్నది

హైదరాబాదులో "ఆ మోదయోగ్యమైన" అభ్యర్థిని బలపరచాలన్న అభిప్రాయం ఉన్నది

నిద్దిపేట రిజర్వుస్థానానికి విధానసభ ఉప ఎన్నికలో జరిగిన తప్పిదం మళ్ళీ జరగకుండా ఉండాలంటే సి పి ఐ అభ్యర్థిని బలపరచాలని కొంటున్నారు

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం41స్థానాలలో అధికారకాంగ్రెస్ 37 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినది విశాఖపట్నం నుండి తిరిగిపోటిదెస్తున్న శ్రీ తెన్నేటి విశ్వనాథంను బలపరచాలనికూడా అధికార కాంగ్రెసు నిరాయించినది

నిన్న రాత్రి వరంగల్‌కు శ్రీ కె. సుదర్శన్‌రెడ్డి పేరును నెల్లూరు శ్రీ డి. కామాక్షయ్య పేరును ప్రకటించిన తర్వాత ఇక ఇప్పుడు హైదరాబాదు సికింద్రాబాదు నిద్దిపేట నియోజక వర్గాలు మిగిలి ఉన్నాయి

సికింద్రాబాదు నుండి యాదవ సంఘ నాయకుడు శ్రీ వీరయ్యను అభ్యర్థిగా పెట్టవచ్చు ఈ విషయంలో నిర్ణయం రేపు జరుగుతుంది

నెల్లూరుకు అధికార కాంగ్రెసు అభ్యర్థిని ప్రకటించడంతో ఇక సి పి ఐకి అధికార కాంగ్రెస్‌కు మధ్య సర్దుబాటు కుదిరేట్టులేదని తేలిపోయింది కావలిలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ టి. వెంకటరెడ్డిని బలపరిస్తే నెల్లూరులో సి పి ఐ అభ్యర్థిని బలపరచవచ్చునని ఇంతకాలం అభ్యర్థిని ప్రకటించకుండా ఉన్నారు

కావలినుండి శ్రీ జి. ఎల్లమందారెడ్డి నెల్లూరు నుండి శ్రీ సర్దేపేనయ్య పోటి చేస్తున్నారు

కేంద్ర మంత్రులు శ్రీ కె రఘురామయ్య డాక్టర్ కె ఎల్ రావు పోటి చేస్తున్న గుంటూరు, విజయవాడ నియోజకవర్గాలలోకూడా సి పి ఐ అధికార కాంగ్రెస్ మధ్య పొటిఉన్నది

సి పి ఐ ఇప్పటికి పార్వతీపురం, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, కావలి, నెల్లూరు కడప, సిద్దిపేట నల్లగొండ, భద్రాచలం నియోజక వర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది

ఆదిలాబాదు, ఖమ్మం, కరీంనగర్ మిర్యాలగూడా, కాకినాడ అనకాపల్లి, సంగారెడ్డి, నరసరావుపేట నియోజక వర్గాలలోకూడా సి పి ఐకి బలముకలదు ఉంది కాని ఆ స్థానాలకు అభ్యర్థులను మాత్రం నిలబెట్టలేదు ఈ నియోజకవర్గాలలో ప్రతిపక్ష సంఘటన, ప్రజాసమితి అభ్యర్థులకు వ్యతిరేకంగా సి.పి ఐ మద్దతు అధికార కాంగ్రెస్ అభ్యర్థులకుంటలిస్తుంది

సి పి ఐ ఆంధ్ర ప్రాంతంలో నరసాపూర్, గుడివాడ గుంటూరు స్థానాలకు తెలంగాణలో మిర్యాలగూడా ఖమ్మం స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది

1967 ఎన్నికలలో కమ్యూనిస్టులకు 25 లక్షల వోట్లు వచ్చాయి తమ ఉమ్మడి వోట్లు చీలిపోకుండా ఒక్కొక్క స్థానాన్ని బట్టి ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలు సర్దుబాట్లు చేసుకోవడానికి యత్నించాయి కాని అఖిల భారత రాజకీయాల దృష్ట్యా సర్ద

[మిగతా 6వ పేజీలో]

సంతంత్రపార్టీకి ఆర్. కె. అమిన్ రాజీనామా

అహమ్మదాబాద్ ఫిబ్రవరి 1 (పి టి ఐ)

రద్దయిన లోక్‌సభలో స్వతంత్రపార్టి సభ్యుడు శ్రీ ఆర్ కె అమిన్ తమ పార్టీకి రాజీనామా చేసారు

గత జనరల్ ఎన్నికలలో ఆయన దంతూకా నియోజకవర్గంనుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు

అర్ధాంతర ఎన్నికలో ఈ నియోజక వర్గం నుండి స్వతంత్రపార్టి తన అభ్యర్థిగా పార్టి రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ హెచ్ ఎం పటేల్‌ను నిర్ణయించినందున శ్రీ అమిన్ రాజీనామా చేసారు ఇదేనియోజకవర్గంనుండి ఇండిపెండెంటుగా పోటి చెయాలని ఆయన నిర్ణయించుకున్నారు

బీహార్ గవర్నర్‌గా దేవ్‌కాంత్ బారువా ప్రమాణ స్వీకారం

పాట్నా, ఫిబ్రవరి 1 (పి టి ఐ)

బీహారు గవర్నరుగా శ్రీ దేవ్‌కాంత్ బారువా నేడు రాజభవన్‌లో జరిగిన ఒక ఉత్సవంలో ప్రమాణ స్వీకారం చేసారు

పాట్నా హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎన్ ఎల్ అంత్యాలియా ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

రాయ్‌బరేలి నుండి ప్రధాని ఇందిర నామినేషన్ దాఖలు

లక్నో ఫిబ్రవరి 1 (యు ఎస్ ఐ)

ఉత్తరప్రదేశ్ నుండి లోక్‌సభకుపోటి చేయడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రేపొక ముగురు రద్దయిన లోక్‌సభ సభ్యులు నేడు నామినేషను దాఖలు చేశారు

ప్రధాని అమె పూర్వనియోజకవర్గం రాయ్‌బరేలి నుండి నామినేషనుపేశారు అమె పేరి నామినేషన్ పత్రాల నాలుగు సెట్లను దాఖల్ చేశారు ప్రధాని నామినేషన్ వేస్తుండటాన్ని భారతీయ విలేకర్లు విదేశీ పత్రికల విలేకర్లు కెమెరాలు టెలివిజన్ కెమెరామెన్‌లు తిలకించారు

పీలిం తీరారు శ్రీమతిగాంధి నామినేషన్‌కు రామ్‌పాల్‌యాదవ్ ఎం బి మౌర్య, నసీమ్ అహ్మద్ బడురామ్ ప్రతిపాదించారు

ఈ రోజు నామినేషను వేసిన మిగతా ముగురు ఎస్ ఎం బెనర్జీ (ఇండిపెండెంటు శ్రీమతి సుశీలాదేవి తులరామ్ (ఇద్దరు అధికార కాంగ్రెస్ వారు) ఈ ముగురు వరుసగ కాన్పూర్ బల్లార్ మాటంపూర్ నియోజకవర్గాల నుండి

(మిగతా 2వ పేజీలో

SAREES
Banaras
Bangalore
Lucknow EMBROIDERY
NYLEX Georgettes
Chiffon
KHATAU VOILS
& Handloom Vanities
FOR ALL OCCASIONS
Dayal's
TILAK ROAD, HYDERABAD
పైన తెల్పిన అన్ని రకములు లభిస్తాయి
దయాల్స్
తిలక్‌రోడ్, అబిడ్స్‌కార్నర్ హైదరాబాద్, ఫోన్: 45975
నేడే వచ్చి మీకు నచ్చినవి ఎన్నుకోండి
(Khan & Sons)

మర్ఫీ, రేడియోలు, ట్రాన్సిస్టర్ల మధుర సంగీతాన్ని మీ క్రొత్త స్నేహితులతో కలసి ఆనందించండి
murphy radio
Delight the home!
NO INITIAL PAYMENT
అనక్తితో నిరీక్షించిన 3 బ్యాండ్లు గల పోర్టబుల్ మర్ఫీ మస్తానా వచ్చేసింది
నెలకు రూ. 35/- మాత్రమే
ఈ పతకం క్రింద మర్ఫీ రేడియోలు మరియు ట్రాన్సిస్టర్లలో అనేక ఇతర నమూనాలు
దిగువవారి వద్ద కొనండి
మేఫేర్ ఎంటర్ ప్రైసెస్
చిక్కడపల్లి, హైదరాబాదు-20 ఫోన్: 87880
మరియు బాయిదా వద్దతిన సైకిళ్ళు మిషిన్లు ఫ్యానులు తుక్కర్లు రికార్డుప్లేయర్లు మరియు సోపా కమ్ బెడ్స్ కూడా లభిస్తాయి
(B.P.)

పంచాంగం

మంగళవారం, ఫిబ్రవరి 2

స్వస్తి శ్రీ చాంద్రమాన సాధారణ నామ సంవత్సర మాఘ శుక్ల సప్తమి ఉదయం గం॥ 8-48 నిం॥ వరకు. తదుపరి అష్టమి అశ్వని ఉదయం గం॥ 9-00 నిం॥ వరకు. తర్వాత భరణి వర్జ్యం మూర్యోదయ పూర్వం గం॥ 5-12 నిం॥ నుండి ఉదయం గం॥ 6-48 నిం॥ వరకు. మరల సాయంత్రం గం॥ 6-21 నిం॥ నుండి గం॥ 7-55 నిం॥ వరకు.

ఉదయము ప్రయాణములూ, ఉద్యోగ ప్రయత్నములూ, స్పెక్యులేషన్, క్రీడా రంగ సంబంధ విషయములూ, గృహనిర్మాణము మొదలగునవి శుభము. బంధు మిత్రులు నుండి సహాయాపేక్షలూ శుభము.

మధ్యాహ్న, సాయం సమయములు ఏ కొత్త ప్రయత్నములూ, శుభము కాదు. వ్యాపారపు ఒప్పందములూ, గృహములు భూములు కొనుగోలుచేయుట, ప్రయాణములూ, ఉద్యోగ ప్రయత్నములూ, స్పెక్యులేషన్, బహిరంగ సభలు శుభ ఫలితములు నీయజాలవు.

వ్యాపార రంగం:- వెండి బంగారములు. స్థాకులు. షేర్లు యథాతథముగా నుండును. మానెలు, మానె గింజలు ధర హెచ్చును. వ్రత్తి, జనవసార తరతగ్గును.

ఆంధ్రభూమి

మంగళవారం, 2 ఫిబ్రవరి 1971

ఒకే సమయంలో బహుళ నవీనాధ్యాయాలు

మన ప్రజాస్వామ్య వ్యవస్థలో,-లోక్‌సభకు అర్ధాంతర-ఎన్నికలు జనానికి కొత్త అనుభవం;-జాతీయ రాజకీయరంగంలో నూతన పరిణామాలు వచ్చివడుతున్నాయి;-నవీన సంప్రదాయాలను సృష్టించడం కొంతవరకూ అవసరం కావచ్చును;-ఐతే, ప్రధాని శ్రీమతి ఇందిరాగారు ఏకకాలంలో అనేక నూతనాధ్యాయాలను ప్రారంభిస్తున్నారు;-అవన్నీ కలిసి దేశాభ్యుదయానికి తోడ్పడతాయని ఎంతగా అభయమిచ్చినా, కానవస్తున్న దృశ్యం ఇంకొక రకముగా ఉంది;-క్షణక్షణం మారుతున్న పొలసీలూ, నిరయాలూ,ఎన్నికలలో విజయమొక్కటే ప్రధానమనే మనస్తత్వాన్ని వ్యక్తం చేస్తున్నాయిగాని అంతకంటె ఉన్నతమైన ఆశయాలను ప్రతిబింబించడం లేదు;-అసాధారణమే సర్వసాధారణమని జనం భావించి, వాటికి అలవాటువడేస్థితి విచిత్రపరిణామాలకు దారితీస్తుందిగాని, ప్రగతి సాధనకు ఉపకరించదు;-విలువలను తలక్రిందులు చేయడమేఅభ్యుదయమని వాదిస్తే సమాధానంలేదు;-ప్రగతికి గీటురాయి ఆయా పొలసీల అంతిమ ఫలితాలు.

తమిళనాడులో అసెంబ్లీకిసైతం"అర్ధాంతర-ఎన్నికలు"జరుగనున్నాయి;-లోక్‌సభ సీట్ల పంపకంలో ద్రవిడ మున్నేట్రకజగం వారికీ,అధికార కాంగ్రెస్‌పార్టీకి పేచీలువచ్చాయి;-అంగీకారం కుదరలేదు;-కజగమ్‌వారు భీష్మించారు;-అధికార కాంగ్రెస్‌కు ఎక్కువ నియోజకవర్గాలలో పోటీచేసే అవకాశం కావాలి;-స్వశక్తితోకాదు;-కజగమ్‌వారి సహాయ, సహకారాలు అత్యవసరం;-అధికారకాంగ్రెస్ బలహీనస్థితి కజగమ్‌వారికి తెలుసును;-అంచేత, తాము ప్రసాదించిన నియోజకవర్గాలతో అధికార కాంగ్రెస్‌సంతృప్తిపడాలన్నారు;-ఒకమట్టంలో, సంప్రదింపులు విఫలమయాయి;-రెండు పార్టీలూ వేర్వేరుగా పోటీచేయడానికి నిశ్చయించాయి;-పరస్పరమైత్రి చెడిందని ఉభయులూ ప్రకటించారు.

అకస్మాత్‌గా పటం తిరగబడింది: రెండుపార్టీలూ ప్రత్యర్థులుగా వ్యవహరించి,లోక్‌సభ ఎన్నికలలో పోటీపడే పరిస్థితిరాకూడదని శ్రీమతి గాంధీ నిశ్చయించి, బహుళమైన త్యాగంచేసి, కాంగ్రెస్ చరిత్రలో కొత్త సంప్రదాయాన్ని సృష్టించారు.

తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పొల్గొనకండా దూరంగాఉంటుంది;-కజగమ్ వారికి సహాయం చేస్తుంది;-ప్రత్యామ్నాయముగా లోక్‌సభ ఎన్నికలలో పది నియోజకవర్గాలను మున్నేట్రకజగమ్ వదులుకొని అధికార కాంగ్రెస్‌కు కేటాయించింది;-కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తుంది.

—ఒప్పందంమీద సంతకాలు చేసుకున్నారు;-ప్రధానిశ్రీమతి గాంధీగారు సాధించిన మనవిజయమిది;-ఒడంబడిక అనంతరమని గడచిన శనివారం నడిరేయివరకూ ఉభయవర్గాలూ భావించాయి;-ప్రధాని జోక్యం చేసుకుని, రాజీ సాధించారు.

అనగా. మొత్తం ఒకరాష్ట్రాన్ని అధికారకాంగ్రెస్‌పార్టీ వదులుకుంది;-తమిళనాడు అసెంబ్లీలో (ఎన్నికల అనంతరం) అధికార కాంగ్రెస్‌పార్టీకి ప్రాతినిధ్యం ఉండదు;-ఒకరాష్ట్రం విధాన సభలో పార్టీసభ్యులు ఒక్కరూలేకపోయినా పరవాలేదుగాని. పది లోక్‌సభ స్థానాల కేటాయింపు ముఖ్యాతిముఖ్యమని ప్రధాని భావించారు.

చివరి క్షణాన జరిగిన ఒడంబడిక,-తమిళనాడు అధికార కాంగ్రెస్‌వారికి బ్రహ్మాండమైన సంతోషం కలిగించిందని కొందరంటున్నారు;-రాష్ట్రనాయకులు తీవ్రనిరాశకు లోనయారని మరికొందరు రాజకీయ పరిశీలకులు తెలియచేస్తున్నారు;-బహుశా రెండూ యథార్థంకావచ్చును;-తమిళనాడులో అధికారకాంగ్రెస్‌కు ఒకటి రెండు"డజన్లు"నాయకులున్నారుగాని,చెప్పదగిన పార్టీ యంత్రాంగం లేదు;-"క్యాడర్లు"లేరు;-అంతా లాంఛనప్రాయం;-ఉన్న నాయకుల మధ్య ఐకమత్యభావంకంటె స్పర్థలుఎక్కువ;-శ్రీ సి.సుబ్రహ్మణ్యం గారు అనుసరించిన విచిత్రవిధానాలన్నీ విఫలమయాయి;-లోక్‌సభ ఎన్నికల పోటీకి తమకు కోయంబత్తూరు నియోజకవర్గాన్ని కేటాయించి తీరాలని భీష్మించారు;-ఆ విషయంలో రాజీ ప్రసక్తిలేదని భీష్మించారు.

ప్రధాని శ్రీమతి గాంధీగారికి శ్రీ సి.సుబ్రహ్మణ్యం పోటీ చేయవలసిన నియోజకవర్గంగురించి అంతగావట్టింపులేదు;-కజగమ్ వారి షరతును అంగీకరించి సుబ్రహ్మణ్యాన్ని వేరొక నియోజకవర్గానికి తరల్చారు;-ఆయన నిరాశచెందడం సహజం;-ఆయన ప్రత్యర్థులు సంతోషించడం అంతకన్నా సహజం. అంచేత సంతోషమూ,సంతాపమూ,-రెండూ ఉంటాయి.

అధికార కాంగ్రెస్ అగ్రనాయకులు, ప్రధాని సహచరులు, లోలోపల బాధపడుతున్నారని ఢిల్లీ నుండి రాజకీయ పరిశీలకులు కొందరు వ్యాఖ్యానిస్తున్నారు;-తమతో సంప్రదించకుండా, ఏకంగా ఒక రాష్ట్రవిధానసభ ఎన్నికలలో తమపార్టికినామరూపాలులేకండా చేయడంవల్ల పార్టీప్రతిష్ఠ దెబ్బతింటుందని ఆందోళన పడుతున్నారట;-తమిళనాడుకు సంబంధించినంతవరకూ, లన్నింటికీ కజగమ్ మీద ఆధారపడాలి; స్థానబలం తుడిచిపెట్టుకుపోయింది.

ముందు ముందు పరిణామాలెలాఉంటాయి? అదటుంచి,ఒకముఖ్యాంశాన్ని విస్మరించరాదు;-అదనంగా మూడు నాలుగు లోక్‌సభ స్థానాలకోసం విధానసభఎన్నికల పోటీనుండి తనపార్టీని ఉపసంహరించారు శ్రీమతి గాంధీ.

కాంగ్రెస్ చరిత్రలోనే ఇదొక అపూర్వ సంఘటన;-శ్రీమతి గాంధీగారి రాజకీయశైలి నిజంగా అనితరసాధ్యం;-లోజుకొక నవీన సంప్రదాయాన్ని సృష్టిస్తున్నారు;-నిన్న మొన్నటి వరకూ ద్రవిడ మున్నేట్రకజగాన్ని కాంగ్రెస్ నాయకులు నిశితముగా విమర్శించేవారు; ప్రాంతీయ, భాషా దురభిమానాలను రెచ్చగొట్టే పార్టీలు దేశాభ్యుదయానికి ప్రమాదకరం అనేవారు; 1968 తరువాత ఆదర్శాల విశదజనరేఖలన్నీ చెరిగిపోయాయి

నాలుగు స్థానాలకోసం ఒకరాష్ట్ర విధానసభలో ప్రాతినిధ్యాన్ని ధారపోయడం అవకాశవాదం కాదంటే,పదవీ వ్యామోహ ప్రేరణలు లేవంటే;-పదవీ వ్యామోహాన్నీ అవకాశవాదాన్నీ మితంచేస్తే ప్రగతి ఆవిర్భవిస్తుందనే భ్రాంతిని విశ్వసించాలి.

ఎక్కడికక్కడ రాజీ;-అడుగడుగునా బేరాలు;-రాజకీయ రంగంలో నైతికప్రమాణాల దిగజారుడుకు అంతంలేని శోచనీయ పరిణామం వచ్చింది.

శ్రీమతి గాంధీగారి ఎన్నికలప్రచారంలో జనసంఘాన్ని అంతు లేకండా విమర్శించడమే ప్రధానాంశముగా పరిణమించింది;-జనసంఘం ఆకారాలా హిట్లర్ నాజీపార్టీకి ప్రతిబింబమని ప్రతి నిముషమూ, ప్రతి సభలోనూ హెచ్చరిస్తున్నారు;-మత ప్రాతిపదికపైన విజృంభిస్తున్న పార్టీలతో ఒడంబడిక కుదుర్చుకున్నారు;-మితవాద కమ్యూనిస్టులతో సర్దుబాట్లు చేసుకున్నారు;-నియంతృత్వ పార్టీలన్నింటినీ నిషేధిస్తేగాని, ఏకపక్ష విమర్శలకు విలువఉండదు.-అర్ధాంతర ఎన్నికలు జాతీయజీవనాన్ని సంపూర్ణంగా కలుషితం చేస్తున్నాయి;-నైతికవిలువలన్నీ వలాయనం చిత్తగించాయి;-సెక్యులరిజమ్ పేరిట ఆధ్యాత్మిక విలువలన్నింటినీ శిథిలంచేశారు;-"సోషలిజమ్" అనే నినాదం ఆచరణరూపం ధరించే సూచనలు కనుమావుమేర కానరావడంలేదుగాని, నదరు నినాదం ధర్మమా అని కొత్త ధనికవర్గంఆవిర్భవించింది;-అక్రమధనార్జనాతృష్ణ సంఘంలో విపరీతముగా వ్యాపించింది;-పెదదారిన ధనవంతుడైన మనుడు నేడు సాంఘిక రాజకీయ రంగాలను శాసిస్తున్నాడు ప్రాథమిక సామాజిక విలువలను తృణీకరించిన జాతి అభ్యుదయాన్ని సాధిస్తుందనుకోవడం వగదికల.

బెంగాల్‌లో ఎన్నికల సర్దుబాట్లకై ఇంకా వివిధ పార్టీల యత్నాలు

కలకత్తా, ఫిబ్రవరి 1 (యు.ఎన్.ఐ)

ఎన్నికల పొత్తులూ, సర్దుబాట్లతోవివిధ పార్టీలు ఇంకా యత్నాలు కొనసాగిస్తూనే ఉండడంతో పశ్చిమ బెంగాల్‌లో ఈ సారి ఎవరి మధ్య ఏవిధంగా పోటీ జరుగుతుందనే విషయం ఇంకా అనిశ్చితంగానే ఉండిపోయినది.

కాంగ్రెసిపార్టీ చీలిపోవడం, రకరకాల సంఘటనలు ఏర్పడడంతో ఈ సారివిన్నికల ఫలితాలు ఎలాఉంటాయనేది అనూహ్యంగా పరిణమించినది.

గత సంవత్సరం మార్చినెలలో బహుళ సంఘటన ప్రభుత్వం కూలిపోయినప్పటి నుండి విధానసభకు ఎన్నికలు జరపాలని వామపక్ష పార్టీలు కోరుతున్నాయి. ఎన్నికలు రానున్న సూచనలు రెండు నెలలుయుండగానే కనిపించినాయి చివరకు ప్రకటనకూడా వేలువడినది అయితే వివిధ పార్టీలు దానికి సన్నాహాలు మాత్రం చేసుకోలేదు.

ఎన్నికల ప్రకటన వెలువడడానికి పూర్వమూ ఆ తరువాత కూడా ఎన్నికల పొత్తుకై అధికార కాంగ్రెస్, బంగ్లా కాంగ్రెస్‌ల మధ్య చర్చలు జరిగాయి. అయితే చివరకు ఆ చర్చలు ఫలించలేదు ఎవరితోటి పొత్తులేకుండా తమంతటతామే ఎన్నికలలో పోటీ చేస్తామని పశ్చిమ బెంగాల్ అధికార కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌సింగ్ నాహర్ ప్రకటించగా,ఉభయ పార్టీలమధ్య ఏదోవిధంగా అంగీకారం కుదిరి కలసిపోటి చేయవచ్చని బంగ్లా కాంగ్రెస్ నాయకుడు శ్రీ అజయ్‌ముఖర్జీ ఆశాభావం ప్రకటించారు.

రద్దయిన పశ్చిమబెంగాల్ విధానసభలో అధికార కాంగ్రెస్ నాయకుడుగా ఉన్న సిద్ధార్థ శంకర్‌రే ఈ సారి రాయ్‌గంజ్ నుండి లోక్‌సభకు పోటీ చేస్తున్నారు. కేంద్ర సహాయ మంత్రి పరిమల్ ఘోష్, ఉపమంత్రి అమియకుమార్‌కిష్కు ప్రభృతులు ఈ సారి కూడా పోటీచేస్తున్నారు

కాంగ్రెసు చీలిపోవడంతో రాష్ట్రంలోని పార్టీ యంత్రాంగమంతా ప్రతిపక్ష కాంగ్రెసుకు లభించినది. ఇప్పటికీ కొన్ని జిల్లాలలో అధికార కాంగ్రెస్ ని ర్మాణ స్వరూపమే సరిగాలేదు. ఎన్నికల ప్రచారానికి విద్యార్థి కాంగ్రెస్ (భద్ర పరిషత్) వైపే పార్టీ అధికంగా ఆధారపడవలసి ఉన్నది.

గత ఎన్నికలలో అవిభక్త కాంగ్రెస్ పార్టీకి 40శాతం మంది వోటర్ల మద్దతు లభించినది. భారీలో అధికభాగం ఇప్పుడు తనను బలపరుస్తున్నట్టు పార్టీ చీలిన తరువాత జరిగిన ఉపఎన్నికలలో తెలినదని అధికార కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు

లోగడ బహుళసంఘటన కూడా ఇప్పుడు చీలిపోయినందున కాంగ్రెస్ చీలికప్రభావం ఇక ఉండదని. అదీ కాక పార్టీ ప్రతిష్ఠ కూడా పెరిగినదనీ, అందువల్ల మిగతా పార్టీల కంటె అధికంగానే అసెంబ్లీస్థానాలు గెలుచుకోగలయని, అధికార కాంగ్రెస్ నాయకులు విశ్వసిస్తున్నారు.

పశ్చిమ బెంగాల్‌లో ప్రతిపక్ష కాంగ్రెస్ మాత్రం ఏకాకిగా మిగిలిపోయింది. దేశస్థాయిలో తన సంఘటనలో ఉన్న ఉసి సంకమ్, స్వతంత్రపార్టీలకు రాష్ట్రంలో చలుకుబడి ఏమీ లేదు. పొత్తుకొనాం ఇతర పార్టీలకు విజ్ఞప్తి చేసినా, ప్రతిపక్ష కాంగ్రెస్‌తో పొత్తుకు ఏ పార్టీ సంసిద్ధత ప్రకటించలేదు.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ, ఆయా పార్టీలతో దాని భావకత్వానకం యునైటెడ్‌లెఫ్ వంటూ ముమ్మరంగా ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు.

288విధానసభ స్థానాలకు, 88లోక్‌సభ స్థానాలకు ఆ సంఘటన తన అభ్యర్థుల జాబితా ప్రకటించినది వాటిలో అత్యధిక స్థానాలు మార్క్సిస్టుపార్టికి కేటాయించారు 282 విధానసభ స్థానాలకు, 88లోక్‌సభ స్థానాలకూ మార్క్సిస్టుపార్టీపోటీ చేసున్నది రద్దయిన లోక్‌సభలో మార్క్సిస్టు సభ్యులైన శ్రీయుతులు జ్యోతిర్మయబాసు. మహమ్మద్ ఇస్మాయిల్ గణేశ్‌ఘోష్, విజయ్ యాదవ్ ఈ సారి కూడా పోటీచేస్తున్నారు. కలకత్తా మేయర్ ప్రసంతసూర్ ప్రొఫెసర్ విజాష్‌దాస్‌గుప్తా మరి కొందరూ కొత్తగా రంగంలో ప్రవేశించారు. కేంద్ర న్యాయశాఖ మాజీమంత్రి శ్రీఅశోక్‌సేన్‌తో శ్రీ ప్రసంతసూర్. మితవాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ హరేన్‌ముఖర్జీతో విజాష్‌దాస్‌గుప్తా పోటీ చేస్తున్నారు.

బారానగర్ నుండి శ్రీ జ్యోతిబాసు. బర్దవాన్ నుండి శ్రీ హరికృష్ణకోనార్ విధానసభకు పోటీ చేస్తున్నారు

రద్దయిన అసెంబ్లీలో మార్క్సిస్టుపార్టీ సభ్యులు 88మంది ఉన్నారు, ఈ సారి తమ పార్టీ బలం ఇంకా పెరుగుతుందని నాయకులు విశ్వసిస్తున్నారు ఐక్యసంఘటన అధికారంతో ఉన్నప్పుడు కార్మికులకు వేతనాలు పెరగడం, భూముల ఆక్రమణ ఉద్యమం సాగడంవల్ల అటుకార్మికులుమద్దతు, ఇటు రైతాంగం మద్దతు తమ పార్టీకి లభించగలదని మార్క్సిస్టు పార్టీ నాయకులు విశ్వసిస్తున్నారు.

అయితే పార్టీ కార్యకర్తలపై నక్సలైట్ దాడులు తీవ్రమై తమ సానుభూతిపరుల వోట్లను వేయకుండా కోలేని పరిస్థితి ఏర్పడుతుందేమోనని మార్క్సిస్టుపార్టీ బాగా భయపడుతున్నది. పోలింగ్‌రోజున అదే జరిగితే పారిశ్రామిక ప్రాంతాలలో పార్టీ తీవ్రమైన నష్టానికి ఎదుర్కోవలసి వస్తుంది. అందువల్లనే తమ స్థానాలలో లేకుండా నక్సలైట్లనుగెంటివేయాలని పార్టీ కార్యకర్తలకు ఇటీవల ఆదేశాలు జారీ చేసారు. అయితే దానివల్ల దక్షిణ, ఉత్తర కలకత్తాలో సంఘర్షణలు మరింత తీవ్రమైనాయి.

మితవాద కమ్యూనిస్టుపార్టీ నాయకత్వానకం సంఘటన ఒక కార్యక్రమం ప్రాతిపదికగా యునైటెడ్ లెఫ్ట్‌కమిటీ ఫ్రంట్‌గా అవతరించి ఎన్నికలలో పోటీ చేస్తున్నది. ఇంతవరకు170 అసెంబ్లీ స్థానాలకు 22లోక్‌సభ స్థానాలకూ తన అభ్యర్థుల పేర్లను ప్రకటించినది. మిగతా స్థానాలలో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ఇంకా ప్రకటించవలసి ఉన్నది.

ఎస్. ఎస్. పి తోటి తిరుగుబాటు పి. ఎస్. పి. వర్గంతోటి కలసి బంగ్లా కాంగ్రెస్ ఒక సంఘటనను ఏర్పాటుచేసినది తనతోకలసివచ్చే పార్టీలకొరకు పి. ఎస్. పి ఇంకా అన్వేషిస్తునే ఉన్నది. బంగ్లా కాంగ్రెస్ సంఘటన మాత్రం 168 అసెంబ్లీ స్థానాలకూ, 28లోక్‌సభ స్థానాలకు పోటీ చేయాలని ప్రస్తుతానికి నిర్ణయించినది. ఈ ఎన్నికల కోలాహలంతో పాటు రాష్ట్రంలో దౌర్జన్యకాండ కూడా తీవ్రమవుతున్నది

విధానసభకు పోటీ చేయకున్న స్థానాలకోసం విధానసభఎన్నికల పోటీనుండి తనపార్టీని ఉపసంహరించారు శ్రీమతి గాంధీ.

రాష్ట్ర ఖాదీ బోర్డు అధ్యక్షుడుగా పి. ధర్మారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (పి.టి.ఐ)

వరంగల్ జిల్లా పరిషత్తు మాజీ అధ్యక్షులు శ్రీ పి. ధర్మారెడ్డి ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు అధ్యక్షపదవిని నేడు స్వీకరించారు.

బోర్డులోని ఇతర సభ్యుల పేర్లు: 1. కందనపల్లి చిన వెంకట్రామరావు, నల్లగొండ, 2 శాసన సభ్యుడు శ్రీ ఎర్నేని సుబ్రహ్మణ్యం, గుడివాడ, 3 శ్రీ పల్లా వెంకటరావు, మాజీ శాసన సభ్యుడు' అమలాపురం 4. శ్రీ ఎస్. వీరాస్వామి' ఉరవకొండ.

బోరు తొలి సమావేశం ఈ నెల 8వ తేదీ జరుగుతుంది.

ఉత్తరప్రదేశ్‌లో రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గుదల

లక్నో, ఫిబ్రవరి 1 (పి.టి.ఐ)

ఉత్తరప్రదేశ్ పశ్చిమ ప్రాంతాలలో రాత్రి ఉష్ణోగ్రతలు బాగా తగ్గిపోయాయి కొన్ని చోట్ల ఉష్ణోగ్రత మంచుగడ్డ కట్టే ఉష్ణోగ్రతకంటె తక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించింది

గత 15 రోజులుగా ఉత్తర ప్రదేశ్ అంతటా చలి ఎక్కువగా ఉంటున్నది. చలి బాధకు లోనై ఇంతవరకు 12 మంది మరణించారు.

జమ్ము-కాశ్మీర్‌లో 41మంది ఖైదీలకు పెరోల్

శ్రీనగర్, ఫిబ్రవరి 1 (పి.టి.ఐ)

చట్ట వ్యతిరేక నంస్థ అని ప్రభుత్వం ప్రకటించిన ప్లెబిసైట్ ఫ్రంట్‌తో సంబంధాలను తెగతెంపులు చేసుకుంటున్నట్టు శ్రీనగర్ సెంట్రల్ జైలులోని 41 మంది ఖైదీలు ప్రకటించినప్పట్నుంచీ జమ్ము-కాశ్మీర్ ప్రభుత్వం వారిని పెరోల్‌పై విడుదల చేసింది.

వీరి పెరోల్ ఈ నెలాఖరువరకు ఉంటుంది షేక్‌అబ్దుల్లాను, ప్లెబిసైట్ ఫ్రంట్ నాయకుడు మీర్జా అఫ్జల్‌బేగ్‌ను జమ్ము-కాశ్మీర్‌లో ప్రవేశించకుండా- నిషేధించిన దరిమిలా జనవరి 9న పై 41 మందిని అరెస్టు చేసారు.

బెంగాల్‌లో ఎన్నికలలో శాంతిభద్రతల రక్షణకు సైన్యం సహాయం

కలకత్తా, ఫిబ్రవరి 1 (యు.ఎన్.ఐ, పి.టి.ఐ)

ఎన్నికల సందర్భంలో పశ్చిమ బెంగాల్‌లో శాంతి భద్రతల నిర్వహణకై సైనిక దళాలు పౌరఅధికారులకు సహాయ పడుతుంది

సైనిక దళాలు,పోలీసుశాఖ, పరిపాలనా శాఖల ఉన్నతాధికారులు సంయుక్తంగా జరిపిన ఒక సమావేశంలో ఈ మేరకు నిర్ణయం గైకొన్నారు.

నేటి సమావేశానికి హాజరైన వారిలో సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ మానెక్‌షా, లెఫ్టినెంట్ జనరల్ జగజిత్ సింగ్‌అరోరా, మేజర్ జనరల్ ప్రేమాంతు భౌదురి, బెంగాల్ గవర్నరు ప్రధాన సంపాదకుడు శ్రీ బి. బి. ఘోష్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సి. సేన్‌గుప్త, హోంశాఖ కార్యదర్శి శ్రీ బి ఆర్. గుప్త, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ వి. కె. బాసు, కలకత్తా పోలీసు కమిషనర్ శ్రీ రంజిత్‌గుప్త ఉన్నారు.

సైనిక బలగాలు త్వరలోనే పశ్చిమ బెంగాల్ చేరుకుంటాయని అధికారవర్గాల వారు ఆ తరువాత చెప్పారు.

ఎన్నికల బహిష్కరణకై కరపత్రాలు పంచిన ఉపాధ్యాయుని అరెస్టు

షిల్లాంగ్, ఫిబ్రవరి 1 యు. ఎన్ ఐ)

లోక్‌సభ ఎన్నికలను బహిష్కరించాలని, 'విప్లవ ప్రజావ్రభుత్వం' స్థాపించేందుకు సహకరించాలని కోరుతూ రహస్యంగా కరపత్రాలు సంచిపెట్టినందుకు దిబ్రుగఢ్ పట్టణంలో ఒక పాఠశాల ఉపాధ్యాయుణ్ణి స్థానిక పోలీసులు అరెస్టు చేసారు

"భారత విప్లవ ప్రజా త్వ ల" పేరిట విడుదలచేసిన ఈ కరపత్రాలలో "వోట్ల కోసం వచ్చే మోసగాళ్లను చంపివేయండి. సాయుధ పోరాటానికి సిద్ధం కండి" అనే నినాదాలు ఉన్నాయి.

పట్టణంలోని అనేక ప్రాంతాలలో ఈ కరపత్రాలు కనిపించాయి. పాఠశాలల ఉపాధ్యాయుల నుండి అనేక కరపత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు చెప్పారు.

ఒరిస్సా అధికార కాంగ్రెస్ ఎన్నికల సంఘం పునర్నిర్మాణ

కటక్, ఫిబ్రవరి 1 (యు. ఎన్. ఐ)

అధికార కాంగ్రెస్ ఒరిస్సా రాష్ట్ర శాఖ ఎన్నికల సంఘం తిరిగి విస్తరణకై మూడవ పర్యాయం నిన్న పునర్నిర్మించారు. పార్టీ నాయకత్వంలోకి పూర్వపు జనకాంగ్రెసు నాయకుల ప్రవేశాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన "యంగ్‌టర్క్" నాయకులకు ఎన్నికల సంఘంలో స్థానం కల్పించే నిమిత్తం సభ్యుల సంఖ్యను 7నుండి13కు పెంచారు

రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ఏ ఇతర పార్టీతోనైనా స్థానాల సర్దుబాట్లకు "యంగ్‌టర్క్" నాయకులు వ్యతిరేకత ప్రకటించి, ఇతర పార్టీలతోనైనా అధికార కాంగ్రెసు కొన్ని స్థానాలకు పోటీ పెట్టకపోతే, ఆ స్థానాలకు తమ స్వంత అభ్యర్థులను నిలబెట్టుతామని కూడా ప్రకటించారు.

ఎన్నికల సంఘసభ్యులలో ఇద్దరు కేంద్ర మంత్రులు శ్రీమతి నందినీశతపథి శ్రీ జగన్నాథరావు ఉన్నారు.

జమ్ము-కాశ్మీర్‌లో ఎన్నికల సంఘం పునర్నిర్మాణ

శ్రీనగర్, ఫిబ్రవరి 1 (పి.టి.ఐ)

జమ్ము-కాశ్మీర్ అధ్యక్షుడు శ్రీ సదీక్ అలీ నేతృత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల సంఘం పునర్నిర్మాణ జరిగింది. ఇందులో 15 మంది సభ్యులు ఉన్నారు. వీరిలో ఆరుగురు కొత్తవారు. వీరిలో ఇద్దరు మహిళలు. ఇద్దరు మాజీ మంత్రులు ఉన్నారు.

ప్రయాణికుల ఘెరావ్ ఫలితంగా మంగుళూరుకు విమానం ఏర్పాటు

బొంబాయి, ఫిబ్రవరి 1 (పి.టి.ఐ.)

మంగుళూరుకు విమానాన్ని ఏర్పాటు చేయమని నిన్న బొంబాయి విమానాశ్రయంలో ప్రయాణికులు ట్రాఫిక్ ఆఫీసర్లను డ్యూటీ ఆఫీసర్లను ఘెరావ్ చేశారు. నిరశనదీక్ష పూనుతామని బెదరించారు

ఇండియన్ ఎయిర్‌లైన్స్ అధికారులు మంగుళూరుకు విమానాన్ని ఏర్పాటు చేశారు

మంగుళూరు, భావనగర్, రాజకోట్‌లకు ఆనో విమానాలను నడుపడానికి పైలెట్లు నిరాకరించడంతో ప్రయాణికులు ఉద్రేకంచెంది డ్యూటీ ఆఫీసర్ గదిని ఘెరావ్‌చేశారు డ్యూటీఆఫీసరు జనరల్ మేనేజర్‌తో మాట్లాడి మంగుళూరుకు సర్వీసును ఎర్పాటుచేయించారు అరుగంటలు ఆలస్యంగా మంగుళూరుకు ప్రయాణికులు వెళ్ళారు. కొందరు తాము బుక్‌చేసుకున్న టికెట్లను రద్దుచేసుకొని వెళ్లిపోయారు.

పంచాయితీ జీపుల ప్రభుత్వ స్వాధీనానికి ముఖ్యమంత్రివిముఖత

నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు ప్రతిపక్షాల సూచన త్రోసివేత

(ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాద్, ఫిబ్రవరి 1

రాష్ట్రంలోని పంచాయితీ సమితులు జిల్లా పరిషత్తుల అధీనంలో ఉన్న జీపులను లోక్‌సభ అర్ధాంతర ఎన్నికలు ముగిసేవరకు స్వాధీనం చేసుకోవాలన్న సూచనను ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తిరస్కరించారు.

ఎన్నికలలో ప్రవర్తనా నియమావళి గురించి నిన్న సచివాలయం కమిటీ హాలులో పథాన ఎన్నికల అధికారి ఏర్పాటు చేసిన అన్ని పార్టీల నాయకుల సమావేశంలో ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు ఈ సూచన చేశారు పంచాయితీ సమితుల జిల్లా పరిషత్తుల అధ్యక్షులు జీపులను ఎన్నికలలో దుర్వినియోగం చెయ్యకుండా అధికారంలో ఉన్న పార్టీకి వినియోగపడకుండా ఉండటానికి జిల్లా కలెక్టరు ఆ జీపులను స్వాధీనం చేసుకోవాలని ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు వాదించారు.

వ్యవసాయాభివృద్ధి పనులు కుటుంబ నియంత్రణ కార్యక్రమాలపాలకు జీపుల స్వాధీనం వల్ల ఆటంకం కలుగగలదని ముఖ్యమంత్రి వాదిస్తూ ఈ సూచనను తిరస్కరించారు.

సమావేశానికి ముఖ్యమంత్రి అధ్యక్షత వహించారు.అధికార, ప్రతిపక్ష కాంగ్రెస్, స్వతంత్ర, బ్యాక్‌వర్డు క్లాసెస్ పార్టీలప్రతినిధులు సమావేశానికి హాజరు కాలేదు. 9 రాజకీయ పార్టీల ప్రతినిధులు - జనసంఘం, మితవాద కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ, తెలంగాణా ప్రజాసమితి. తెలంగాణా కాంగ్రెసు, సంయుక్త సోషలిస్టుపార్టీ, రివల్యూషనరీపార్టీ, భారతీయ క్రాంతిదళ్, మైనారిటీస్ అండ్ లేబర్‌పార్టీల ప్రతినిధులు సమావేశానికి హాజరైనారు.

సమావేశంలో ఆమోదించిన కొన్ని అంశాలు:—

వోటర్లకు రాజకీయ పార్టీలు గుర్తింపుకోసం ఇచ్చే పోలింగ్‌బీటీలపై అభ్యర్థి పేరుగానీ, ఎన్నికలగుర్తుగానీఉండరు

కులం, భాష, మతం,వర్గాలకుచెందిన ప్రజలమధ్య ప్రస్తుతంఉన్న విభేదాలను పెంపొందించడానికి లేదా పరస్పర ద్వేషాన్ని కలిగించడానికి దోహదపడే కార్యకలాపాలను ఏ రాజకీయపార్టీకూడా ప్రోత్సహించరాదు.

రాజకీయపార్టీ ఏదైనా ఉద్యమాన్ని ప్రారంభిస్తే హింసను రెచ్చగొట్టరాదు; తదితర రాజకీయపార్టీని విమర్శిస్తే ఆ విమర్శ సిద్ధాంతం, కార్యక్రమాలకు, గతంలో ఆపార్టీచేసిన పనులకు దానిదల్ప్రకు మాత్రమే పరిమితం కావాలి.

ఇతరపార్టీల సభలను ఊరేగింపులను తమ పార్టీ అభిమానులు ఆటంకపరచకుండా అన్నిరాజకీయపార్టీలూ జాగ్రత్తలు తీసుకోవాలి

శాంతి భద్రతల రక్షణకై ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకుంటూ. పౌరహక్కులకు భంగం కలిగించే విధంగా గాని, స్వేచ్ఛగా ఎన్నికల ప్రచారానికి ఆటంకం కలుగజేసే విధంగాగాని ఏలాంటి నిషేధాజ్ఞలూ, నిర్బంధాలూ ప్రభుత్వం విధించరాదు.

ఎన్నికల ప్రచారానికి అధికారాన్ని వినియోగించినట్లు అనుమానంకూడా కలుగనివిధంగా అధికారంలోఉన్నపార్టీ వ్యవహరించాలి. తమ అధీనంలో ఉన్న ప్రభుత్వాధికారాన్ని తమపార్టీసభ్యుల ప్రయోజనాకు. అనుకూలంగా, ఇతరపార్టీసభ్యుల ప్రయోజనాలకు భంగకరంగా ఉండనట్లు వినియోగించుకొనరాదు.

వోట్లసంపాదనకై కులమత తత్వాలను రెచ్చగొట్టరాద

రావూరి వెంకటసుబ్బమ్మకు అత్యుత్తమ రచయిత్రిగా సాహిత్య అకాడమీ బహుమతి

తిరుమల రామచంద్ర, కుందుర్తి, దాశరథి రంగాచార్య, మోదుకూరి జాన్సన్‌కు బహుమతులు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు ఫిబ్రవరి 1

రాష్ట్ర సాహిత్య అకాడమీ ప్రత్యేక సభ్యులుగా ఎంపిక చేసిన శ్రీ దువ్వూరి వెంకటరమణయ్యతో సహా నలుగురిని నిన్న అకాడమీ అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి శాలువలు బంగారు పతకాలు బహూకరించి సన్మానించారు.

అకాడమీ వార్షికోత్సవం సందర్భంగా ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ బెజవాడ గోపాలరెడ్డి పైవారిని అకాడమీ ప్రధాన సన్మానించారు.

సాహిత్య సమీక్ష వచన కావ్యము, నవల, కథానిక, నాటక రచనలలో ఉత్తమములుగా ఎంపిక చేసిన మరొక 5 గురికి శ్రీ గోపాలరెడ్డి బహుమతులు అందజేశారు

రచయితలలో అత్యుత్తమ స్థానం శ్రీమతి రావూరి వెంకటసుబ్బమ్మకు లభించింది సాహిత్య సమీక్షకు శ్రీ తిరుమల రామచంద్రకు పద్య కావ్యరచనకు శ్రీ కుందుర్తి ఆంజనేయులుకూ, నవలా రచనకు శ్రీ దాశరథి రంగాచార్యులు నాటక రచనకు శ్రీ మోదుకూరిజాన్సన్‌కూ బహుమతులు లభించాయి

అకాడమీ ప్రచురించిన12 పుస్తకాలను కూడా ఈ ఉత్సవంలో శ్రీ గోపాలరెడ్డి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా శ్రీ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ తెలుగుభాష,సారస్వతము గత 40,50 సంవత్సరాలలో ఎంతో ప్రభావితమైన ప్రదారాన్ని పొందాయనీ, వచ్చే 10 లేక20 సంవత్సరాలలోభాషలో ఏయే మార్పులు వస్తాయో ఊహించటం కూడా సౌర్యం కాదనీ అన్నారు

అకాడమీ ప్రత్యేక సభ్యులను శ్రీ దివాకర్ల వెంకటావధాని సభకు పరిచయం చేశారు శ్రీమతి నాయని కృష్ణకుమారి శ్రీమతి రావూరి వెంకట సుబ్బమ్మను పరిచయం చేశారు. మిగిలిన బహుమతి గ్రహీతలను డాక్టర్ బి. రామరాజు పరిచయం చేశారు

ఈ సభకు శ్రీ దేవులపల్లి రామానుజరావు స్వాగతం పలుకగా డాక్టర్ బి. రామరాజు వందన సమర్పణ చేశారు.

'నేనూ నక్సలైటునై ఉండేవాడినే'

—బి ఎమ్. బిర్లా

కలకత్తా, ఫిబ్రవరి 1 (యు.ఎన్ ఐ)

"నేనేగనుక యువకుణ్ణయితే నక్సలైటయ్యుండేవాడిని"అని ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ బి ఎం బిర్లా నిన్న ఇక్కడ అన్నారు

"కళాశాలల కోర్సులు పూర్తి చేసిన యువతీ యువకులు నూరు సంవత్సరాల క్రితం పరిస్థితులను సహించే స్థితిలో లేరు"అని ఆయన ఇంజనీరింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు

"తమ జీవనభృతికోసం సరైన అవకాశాలు కానిపక్షంలో వారు తిరుగుబాటు జరిపితే అందులో ఆశ్చర్యం ఏమీలేదు"అని ఆయన అన్నారు

23600 యేండ్లనాటి మానవ కపాలం

లాస్ ఎంజెల్స్, ఫిబ్రవరి 1 (ఎ పి)

1936లో లాస్ ఎంజెల్స్‌వద్ద కార్మికులు తవ్వకంపని సాగిస్తుండగా లభించిన మానవకపాలం 23600 సంవత్సరాల కాలంనాటిదని శాస్త్రజ్ఞులు అన్నారు

ఈ కపాలాన్ని చాలాకాలం ఒక మ్యూజియంలో భద్రపరిచారు. అయితే ఆతరువాత శాస్త్రజ్ఞులు దానివయసును కనుగొనేవిషయం ఆలోచించారు.

అమెరికాలో ఇంతవరకు లభించిన ప్రాచీన మానవ అవశేషాలలో ఈ కపాలం ఎక్కువ వయసుగలది

ఇంతకుముందు లభించిన అవశేషాల వయసు 20 000 సంవత్సరాల వరకు ఉన్నది

అయితే ఇండోర్లైనా, ఆఫ్రికాలో లభించిన మానవ అవశేషాల వయసు 10లక్షల సంవత్సరాలవరకు ఉన్నది

అలీగఢ్ స్థానం నుండి యూనస్ సలీమ్ పోటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (పి టి.ఐ)

తెలంగాణా నుండి పోటీ చేయడానికి టికెట్టు లభించకపోవడంతో కేంద్ర మంత్రి యూనస్ సలీమ్ ఈసారి ఉత్తర ప్రదేశ్‌లోని అలీగఢ్ నియోజకవర్గం నుండి లోక్‌సభకు పోటీ చేస్తున్నారు

బీహార్‌లోని బక్సార్ నియోజకవర్గం నుండి పశ్చిమ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్‌తో బీహార్ అధికార కాంగ్రెస్ అధ్యక్షుడు ఎ పి. శర్మ పోటీ చేస్తారు

కేరళలో ఏడు లోక్‌సభ స్థానాలనుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు

పంజాబ్‌లోని తరన్‌తరన్ నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయతలచిన లోక్‌సభ స్పీకర్ శ్రీ జి ఎస్. ధిల్లాన్ ఇవ్వడు అధికార కాంగ్రెస్ టికెట్టు కోరారు. తనకు పోటీ పెట్టాలని అకాలీదళ్ నిర్ణయించడంతో శ్రీ ధిల్లాన్ పై విధంగా అభ్యర్థించారు

అధికార కాంగ్రెసు ఇంతవరకు 400 లోక్‌సభ స్థానాలకు తన అభ్యర్థులను నిర్ణయించి వారి పేర్లను ప్రకటించినది

మొత్తం 518 స్థానాలలోనూ 95 స్థానాలను మితవాద కమ్యూనిస్ట్ పార్టీ పి ఎస్ పి. జనకాంగ్రెస్ బంగ్లా కాంగ్రెస్, డి.ఎం.కె. లకు ఇవ్వాలని అధికార కాంగ్రెస్ ప్రస్తుతానికి నిర్ణయించినది.

అధికారకాంగ్రెస్ సభ్యుడు వీరమాచనేని రాజీనామా

విజయవాడ ఫిబ్రవరి 1 (యు. ఎన్. ఐ)

అధికార కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ నిన్న పార్టీకి రాజీనామా చేసి ఏలూరు నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎన్నికలలో పోటీ చేయదలచినట్లు ప్రకటించారు.

నిన్న శ్రీ వెంకటనారాయణ ఏలూరులో ఒక ప్రకటన చేస్తూ అధికార కాంగ్రెసులో నిరంకుశత్వం క్రమక్రమంగా వ్యాప్తిచెందుతున్నదనీ పార్టీ ఆశయాలకు గాక వ్యక్తులకే ప్రాధాన్యత హెచ్చి పోతున్నదనీ ఆరోపించారు.

ఎన్నికల ప్రణాళికను ఎ ఐ సి సి లో చర్చించే వీలులేకుండా చేసినందుకుఆయన అధికార కాంగ్రెసును తీవ్రంగా విమర్శించారు.

రాష్ట్రంలో 7 స్థానాలకు ముస్లింలీగ్ అభ్యర్థుల నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (యు.ఎన్.ఐ)

ముస్లింలీగ్ రాష్ట్రశాఖ ఎన్నికలలో పోటీచేసే ఐదుగురు అభ్యర్థులపేర్లు నిన్న ప్రకటించింది

హైదరాబాద్‌నుండి శ్రీ మహమ్మద్ అలీ ఖాన్ కలీమ్, సికిందరాబాద్‌నుండి శ్రీ ఉస్మాన్‌బిన్‌సాలే, నిజామాబాద్‌నుండి శ్రీ దున్నుంఅలీ. కడప నుండి శ్రీ నయ్యద్ అబ్దుల్ మన్నాన్, కర్నూల్ నుండి శ్రీ కె. ఎమ్. అన్సారీ. నంద్యాలనుండి శ్రీ ఖాజా అబ్దుల్ అజీజ్, గుంటూరునుండి శ్రీ హమీదుద్దీన్ మహబూబ్‌లు పోటీచేస్తారు.

మిగిలిన మూడు నియోజక వర్గాలలో పోటీచేసే అభ్యర్థుల పేర్లు తర్వాత ప్రకటిస్తారు.

హిల్‌స్ట్రీట్ జూనియర్ కాలేజి విద్యార్థి సంఘ కార్యవర్గం

సికిందరాబాద్, ఫిబ్రవరి 1

హిల్‌స్ట్రీట్ జూనియర్ కళాశాల విద్యార్థి సంఘఎన్నికలు ఇటీవల జరిగాయి కార్యవర్గానికి ఈ క్రిందివారిని ఎన్నుకొన్నారు:

అధ్యక్షుడు టి. జాన్‌కనకాంబరమ్ ఉపాధ్యక్షుడు జి నులేష్‌అసంద్ ప్రధాన కార్యదర్శి క విజయకుమార్ సహాయ కార్యదర్శి వి. వెంకటేశ్వరరావు క్రీడా కార్యదర్శి వై. యాదగిరి సాంస్కృతిక కార్యదర్శి పి. రామస్వామి సారస్వత కార్యదర్శి ఎ. కృష్ణ

తనికెళ్ల గ్రామంలో మహిళామండలి భవనానికి శంకుస్థాపన

(ఆంధ్రభూమి విలేకరి)
ఖమ్మం ఫిబ్రవరి 1

ఖమ్మం పంచాయతీసమితికి చెందిన తనికెళ్ల గ్రామంలో మహిళామండలి భవనానికి సమితి అధ్యక్షుడు శ్రీ రాయల వీరయ్య ఇటీవల రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా శంకుస్థాపన చేసారు

మహిళా సంక్షేమ పథకాల క్రింద పంచాయతీసమితి 5వేలు రూపాయలు అంచనా వ్యయం మంజూరు చేసింది.

నూతనంగా నిర్మించే ఈ భవనంలో మహిళామండలి కార్యాలయం, ఒక కుట్టు కేంద్రం ఏర్పాటు చేస్తారు.

హనుమంతయ్యకు జనసంఘ్ అభ్యర్థి గోపాలకృష్ణ పోటీ

బెంగుళూరు, ఫిబ్రవరి 1 (యు ఎస్.ఐ.)

ఎన్నికలలో కేంద్ర పశుత్వ న్యాయశాఖ మంత్రి శ్రీ కె. హనుమంతయ్యకు వ్యతిరేకంగా బెంగుళూరు నియోజకవర్గం నుండి నాలుగు పార్టీల సంఘటన అభ్యర్థి కన్నడకవి ప్రొఫెసర్ గోపాలకృష్ణఅడిగ పోటీచేస్తున్నారు.

నిన్నక్కడ జనసంఘ ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవంలో ప్రొఫెసర్ గోపాలకృష్ణ పేరును ఎన్నికలలో పోటీకై ప్రకటించాయి.

మితవాద కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఎమ్ ఎస్. కృష్ణన్, జనతాపక్ష అభ్యర్థి శ్రీ టి నుబ్రహ్మణ్యం కూడా ఈ నియోజకవర్గం నుండియె పోటీచేస్తున్నారు.

బి. పి. మౌర్య అధికార కాంగ్రెస్‌లో చేరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (పి. టి. ఐ)

రిపబ్లికన్‌పార్టీ నాయకుడు శ్రీ బి. మౌర్య నేడు అధికార కాంగ్రెస్‌లోచేరారు. ఆయన ఉత్తర ప్రదేశ్‌లోని హాపూరి నియోజకవర్గంనుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికలలో పోటీ చేస్తారు.

1967 ఎన్నికలలో శ్రీ మౌర్య ఇదే నియోజకవర్గంలో బి. కె డి. ప్రధాన కార్యదర్శి శ్రీ వ్రజకిశోర్ శాస్త్రికి ప్రత్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు

ఐ.టి.ఐ. నాల్గవ తరగతి సిబ్బంది సంఘం

హైదరాబాద్, ఫిబ్రవరి 1

ఐ టి.ఐ నాల్గవ తరగతి సిబ్బంది సమావేశం ఇటీవలజరిగింది. సమావేశంలో ఐ టి.ఐ. ప్రిన్సిపాల్ నయ్యద్‌సుల్తాన్ ప్రసంగించారు

నూతన కార్యవర్గానికి ఈ క్రింది సభ్యులను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు

అధ్యక్షుడు ఎ కిష్టయ్య ఉపాధ్యక్షుడు డి. సత్యనారాయణ ప్రధానకార్యదర్శి నయ్యద్ అబుల్‌హసన్ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ యూసఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి యస్. బాబూరావ్ కోశాధికారి సాయన్న

తిలేర్ గ్రామంలో గాంధీజీ యూత్‌క్లబ్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 1

మహబూబ్‌నగర్ జిల్లా ఆత్మకూరు తాలూకా, తిలేరు గ్రామంలో గాంధీజీయూత్ క్లబ్, నూతననవత్సర, ఎన్నికలు ఇటీవల శ్రీ ఎం గోపాల్ అధ్యక్షతన జరిగాయి. నూతనకార్యవర్గానికి ఈ క్రిందివారినిఎన్నుకున్నారు

అధ్యక్షుడు: యం, రాములు, ఉపాధ్యక్షుడు: శంకర్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి: యం డి. జహంగీర్, సహాయ కార్యదర్శి: యస్. రాములు, గేమ్స్ కార్యదర్శి: యం. డి. అలీ,కోశాధికారి: జి మల్లయ్య గ్రంథాలయ కార్యదర్శి: కతలప్ప, సలహాదారు: బాలస్వామి

సభ్యులు: జి. నర్సిములు, కె వీరారెడ్డి కె. శ్రీ నివాస్. టి రామచంద్రరావు, చంద్రయ్య, వెంకటయ్య, ఎం. సి నారాయణ, షేక్ మహబూబ్, టి నారాయణ హన్మంతు, బాల్‌రెడ్డి.

బెంగాల్లో 209 అసెంబ్లీ స్థానాలకు అధికార కాంగ్రెస్‌పోటీ

కలకత్తా, ఫిబ్రవరి 1 (పి. టి. ఐ.)

పశ్చిమ బెంగాల్‌లో మొత్తం 29లోక్‌సభ స్థానాలకూ 209 విధానసభ స్థానాలకూ, తమ పార్టీ పోటీ చేస్తున్నదని అధికార కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బిజయ్ సింగ్ నహార్ తెలిపారు

మరి 24విధాన సభస్థానాలకు, ఏడు లోక్‌సభ స్థానాలకు అధికార కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను నిన్న ప్రకటించారు. లోగడ 22 లోక్‌సభ స్థానాలకు 185 విధానసభ స్థానాలకూ పోటీ చేస్తున్న తమ పార్టీ అభ్యర్థుల పేర్లను గత నెల 25వ తేదీన ప్రకటించారు

ఇతర పార్టీలతో సర్దుబాట్లకు వీలుగా 67విధానసభ స్థానాలలో అధికార కాంగ్రెస్ తన అభ్యర్థులను నిర్ణయించలేదు.

అరామ్‌బాగ్ నియోజక వర్గంనుండి పోటీచేస్తున్న ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ వి.సి. సేన్‌కు, తమ్లుక్ నుండి పోటీ చేస్తున్న బంగ్లా కాంగ్రెస్, నాయకుడు శ్రీ అజయ్‌ముఖర్జీకి. కలకత్తాలో ఒక నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ఫార్వర్డ్‌బ్లాక్ నాయకుడు శ్రీ హేమంత కుమార్ బాసుకూ. బారానగర్ నుండి పోటీ చేస్తున్న మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ జ్యోతిబాసుకు, పోటీ పెట్టరాదని అధికార కాంగ్రెస్ నిర్ణయించినది.

ఎనిమిది లోక్‌సభస్థానాలను కూడా ఇతర పార్టీలకు వదలివేసారు.

లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఉద్యోగుల సంఘం ఎన్నికలు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 1

శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది ఈ క్రింది వారితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

కందాళ యాదగిరిరాచార్యులు అధ్యక్షుడు కుంతీపురం శేషాచార్యులు కార్యదర్శి పూడెవు నరసింహారావు జాయింటు కార్యదర్శి కె రాంరెడ్డి కోశాధికారి డి. చంద్రశేఖరశర్మ జి కివన్ బాలే సభ్యులు:

క్షీరసాగరం వరదాచార్యులు యం. యాదగిరిస్వామి (నలహాసంఘ సభ్యులు)

కరీంనగర్ ప్రజాసమితి అభ్యర్థికి వేములవాడ విద్యార్థుల మద్దతు

(ఆంధ్రభూమి విలేకరి)
వేములవాడ, ఫిబ్రవరి 1

జనవరి 24వ తేదీన వేములవాడలో జరిగిన విద్యార్థుల సమావేశంలో కరీంనగర్ లోక్‌సభ స్థానానికి ప్రజాసమితి అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ సత్యనారాయణరావుకు మద్దతు ప్రకటిస్తూ తీర్మానించారు.

విద్యార్థి నాయకులు శ్రీ యస్. పద్మనాభం. జగన్మోహన్, భూపతిరెడ్డిగారలు ఈ సందర్భంలో ప్రసంగించారు.

సుభాస్ యువజన సంఘం ఎన్నికలు

సిర్పూర్, ఫిబ్రవరి 1

సిర్పూర్ తాలూకా కన్నెవల్లి గ్రామములో సుభాస్ యువజన సంఘం ఎన్నికలు ఇటీవల జరిగాయి.

నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు: జె. రాజేశ్వర్‌రావు, ఉపాధ్యక్షుడు: టి. కుమారస్వామి. ప్రధాన కార్యదర్శి: ఆర్. వెంకటయ్య. సంయుక్త కార్యదర్శి: జి. రాంబాబు. ఆటల కార్యదర్శి: జి. నరహరి, సాంస్కృతిక కార్యదర్శి: జి. మధుకర్‌రావు.

అంకుషాపురం పాల సరఫరా సహకార సంఘ కార్యవర్గం

హైదరాబాద్, ఫిబ్రవరి 1

హైదరాబాద్‌జిల్లా హయత్‌నగరు సమితిలోని అంకుషాపురం గ్రామ పాలసరఫరా సహకార సంఘం సమావేశం డాక్టర్ నోముల లక్ష్మీనర్సయ్య అధ్యక్షతన జరిగింది నూతన కార్యవర్గానికి ఈ క్రింది వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

అధ్యక్షుడు డాక్టర్ నోముల లక్ష్మీనర్సయ్య కార్యదర్శి భద్రము సిద్ధారెడ్డి సభ్యులు యస్. నర్సింహారెడ్డి. బి. రంగారెడ్డి, వి దయానందరెడ్డి అర్జయాదగిరి రెడ్డి బత్తులయాదయ్య. బత్తుల శంకరయ్య గంగినర్సింహ.

గద్వాలలో పురందరదాస ఉత్సవాలు

గద్వాల, ఫిబ్రవరి 1

గద్వాలలోని శ్రీ సి. హనుమంతాచార్యులవారిఆంజనేయదేవాలయంలో శ్రీ భక్తపురందరదాసులవారి పుణ్యదిన ఉత్సవాలు గత మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.

ఉదయం దేవాలయంలో మంత్రాలయం నుండి వచ్చిన శ్రీ వాణీంద్రాచార్యులు. స్థానిక త్రిభాషా పండితులు శిరోమణి శ్రీ జయతీర్థాచార్యుల వర్యవేక్షణలో "పవమాన హోమం" జరిగింది.

మధ్యాహ్నం బ్రాహ్మణ సంతర్పణ. రాత్రి శ్రీపురందరదాసునికీర్తనం గానము, భజనలు జరిగాయి.

ఆతర్వాత పురందరదాసులజీవితమహాత్మ్యము గురించి పలువురు పండితుల ఉపన్యాస కార్యక్రమాలు జరిగాయి

పురప్రముఖులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

గర్భంలోని శిశువుకు వైద్య సహాయం

జర్మన్‌శాస్త్రవేత్తల నూతనవిజయం

బాన్. ఫిబ్రవరి 1 (యు.పి.ఎస్.)

గర్భిణీ వైద్యానికి చెందిన ప్రత్యేక రంగంలో సూపర్ సోనిక్స్ అనే అతి తీవ్ర శబ్దతరంగాల వినియోగం ఇటీవలికాలంలో ప్రాముఖ్యాన్ని పొందిందనటం నిజం దీన్ని ఎకోలాట్ విధానం అంటారు అంటే శబ్దతరంగాల్ని చూలాలిఉదరంలోకి ప్రసారంచేసి దాని ప్రతిధ్వనులను నమోదు చేసి పరిశీలించటం ద్వారా గర్భస్థ పిండాన్ని, లేదా శిశువును గూర్చిన వివరాల్ని తెలుసుకోవటమన్నమాట. ఈ విధానంద్వారా నెల తప్పిన నాలుగు - ఆరు వారాల తర్వాత గర్భిణీ నిజమైందీ లేందీ తెలుసుకోవచ్చు. ఆ తర్వాత గర్భంలో ఎదిగే పిండాన్ని గూర్చి, ఆ తర్వాత శిశువును గూర్చి, పసూతి వివరాలు తెలుసుకొని తల్లీ, శిశువుల ఆరోగ్యాన్ని కాపాడటానికి తగు చికిత్సా విధానాన్ని రూపొందించవచ్చు అయితే తరుచూ యీ ఎకోలట్ విధానంద్వారా గర్భస్థ శిశు హృదయ స్పందనపై పరిశీలనలు జరపటం తల్లీ శిశువుల ఆరోగ్యానికి హాని కలిగిస్తుందన్న విషయంపై శాస్త్రజ్ఞులు ఇంకా ఏకాభిప్రాయానికి రాకపోవటంవలన యీ విధానం బహుళ ప్రచారం గాలేదు. ఫలితంగా నిపుణులు ఆ విధానాల్ని గూర్చి పరిశోధన చేయటం జరుగుతున్నది

గర్భస్థ పిండానికి తగు పోషక పదార్థాన్ని అందించటానికిగానుబెర్లిన్‌నిపుణుడు ఆచార్య సాలింగ్ కనుగొన్న విధానాలపై గూడా ఇంకా తగు పరిశీలనలు జరగాలని ప్రసూతి వైద్యరంగం భావిస్తున్నది. గర్భలోని పిండంపెనుగున్న పొరకు అమినో యాసిడ్స్‌ను ఇంజక్ట్ చేయటం వలన పిండం ఎదగటానికి కావలసిన పోషక పదార్థాన్ని అందించవచ్చు. సరైన ఆహారం లేక బలహీనంగావుండే గర్భవతుల విషయంలో శిశు పిండానికి పోషక పదార్థాన్ని ఏదోవిధంగా అందించాలి లేకపోతే శిశువు ఎదుగుదల నిలిచి, వనవం తర్వాత జన్మించే శిశువు మెదడు అభివృద్ధి చెందక పోవ్వటం జరుగుతూంది మరోమాటలో తెలివి తక్కువవాళ్ళు జన్మించటం జరుగుతుంది ఆచార్యసాలింగ్ విధానం వలన పిండానికి కావలసిన పోషక పదార్థాలు లభించటం జరుగుతుందిగాని ఒక్కొక్కసారి నెలలు నిండకముందే నొప్పులు వచ్చి ప్రసవం జరిగే ప్రమాదం వుంది.

విద్యార్థినులు ప్రైవేటుగా ఇంటర్మీడియేట్ పరీక్షకు హాజరయే అవకాశం

రద్దు చేయరాదని విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (యు.ఎన్.ఐ)

రాష్ట్రంలోని ఇంటర్మీడియేట్ పరీక్షకు విద్యార్థినులు ప్రైవేటుగా చదివి హాజరు కాగలిగేట్టు రాష్ట్ర ఇంటర్మీడియట్‌బోర్డు నిర్ణయించాలని తెలంగాణా జూనియర్ కాలేజిల, ఉన్నత పాఠశాలల కేంద్రకార్యచరణ సమితి కన్వీనర్ శ్రీ జి. నిరంజన్ నిన్న విజ్ఞప్తి చేశారు.

ఇదివరలో విద్యార్థినులు ఇంటర్మీడియట్ పరీక్షకు ప్రైవేటుగా హాజరుకావటానికి ఇదివరలో అనుమతించి ఇప్పుడా అవకాశాన్ని రద్దుచేయటంవల్ల వందలాది విద్యార్థినులకు చాలానష్టం వాటిల్లుతున్నదని శ్రీ నిరంజన్ అన్నారు.

ఆలీగఢ్ స్థానం నుండి యూనస్ సలీమ్ పోటీ

తలనొప్పా? ఘూ?
శాలోఫెన్
బాధానివారిణి మాత్రలు
చప్పున, చల్లగా మీ బాధని పోగొడ్తాయి
శాలోఫెన్ ఉన్నచోట బాధ ఉండదు
శాలోఫెన్ మాత్రలు ఇప్పుడు విరివిగా దొరుకుతున్నాయి. తలనొప్పి, పంటినొప్పి, జ్వరలక్షణాలు. కండరాలనొప్పి - వీటికి శాలోఫెన్ వాడిచూడండి శాలోఫెన్ మాత్రలు పెద్దవి, గుణంలోకూడా గొప్పవి శాలోఫెన్ మాత్రల తయారుకి వాడండే ఉత్తమ ఔషధోత్పత్తి ప్రమాణాలు ప్రపంచమంతటా డాక్టర్ల సిఫారసు తీసుకోండి
ఐటి అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారింపే అని గుర్తు ఉంచుకోండి
అమృతాంజన్ లిమిటెడ్ మద్రాసు-4
FDSAS1081TEB

అదనపు సంపాదన పరుల్లో మీరూ చేరండి ఇప్పుడే

"మూడే మూడు నెలల్లో 2000 రూపాయలు సంపాదించాను. అవును. ఆదాయాలు తరుగుతూ, ధరలు పెరుగుతూవున్న ఈ రోజుల్లో ఇంతెంతగానో అనుకుంటుంది. నేనొక ఇల్లాలిని. నా తీరిక సమయంలోనే ఇరవై రూపాయలు సంపాదించాను. అవని మీరు కూడా చేయవచ్చును."

అని విజయవాడ కాపి శ్రీమతి రామసీత అంటున్నారు. బోలెడంత డబ్బు! కొన్ని గంటల తీరికవున్న ఇల్లాలు అవిరి. ఏమిటావిర కిటుకు? అదే "మార్గదర్శి" ఏజంటు.

అదేమన్నా పని? మనకు తెలిసిన పనులు అంటే — ఇరుగు పొరుగు వారికో చెప్పాపెట్టి, పప్పు పిండివాంటివో, కూరలమ్మి, కొత్త ఇల్లాంత్రకో దొరికేస్తూనే ఈ డబ్బు సంపాదించిందామె. వెనువెంట తేలిక వాయిదాలలో డబ్బుని దక్కగా ఎలా మదుపు పెట్టవచ్చో అమె వారికి తూమించింది. చెప్పిన ప్రతి పాఠాలోనూ అమెకు మంచి కమీషన్ వచ్చింది.

మీరూ శ్రమం పొతరండి. "మార్గదర్శి" చిట్‌ఫండ్ ఏజంటుగా చేరండి ఇతరులకు డబ్బు విషయంలో మంచి సాయం చేసినట్లూ అవుతుంది మీ ఆదాయానికి మరికొంత జోడించినట్లూ అవుతుంది. అందువల్లనే ఇది తీరిక సమయాన్ని సంతృప్తిగా, సార్థకంగా వినియోగించే చక్కని వ్యాపకం

డబ్బుకోసమేనా మీ చింత? మార్గదర్శి ఉన్నది మీ చింత!

మార్గదర్శి
చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
అబిడ్ సెంటర్, హైదరాబాదు-1 బిసెంట్‌రోడ్డు, విజయవాడ-2
మెయిన్‌రోడ్డు విశాఖపట్నం-1
kiran

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL-327 TEL

బలం ఆరోగ్యం పొందండి

ఆధునిక శాస్త్రీయవిద్యుత్పరికరముల సహాయముతోఉచిత చికిత్సచేయబడును. వర్షాభావగ్రాంచిన గుప్త రోగములు స్పెషలిస్టుడా॥ రాజా బలహీనతకు శక్తిహీనతకుశాస్త్రీయమైనచికిత్స చేయుదురు వెండ్లిముందు లేక తరువాత ఒకసారి సంప్రదించండి.
ముఖ్యమైనవ్యాధి నివారణ చేయుటకు 12 గంటల వ్యవధి అవసరము.
స్త్రీలకు ప్రత్యేక సూచన:
స్త్రీల కేసులను పరీక్ష చేయడానికి లేడీ డాక్టర్‌ను ప్రత్యేకంగా నియమించాము,
వేళలు: ఉదయము 8 నుండి 9-30 రాత్రి
రాజా డిస్పెన్సరీ
కాచిగూడ, స్టేషన్‌రోడ్:
ప్రభాత్‌టాకీస్‌వద్ద, హైదరాబాద్-27
(Khan & Sons)

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
చిట్. టెండర్ నోటీస్

సీలు వేయబడిన టెండర్లు రిజిష్టరు అయిన కంట్రాక్టర్లుగాని లేక పెద్ద కంపెనీలనుండి దిగువ నుదహరించిన పనుల కొరకు తీసుకొనబడును.

వ.నె.	పని పేరు	కంట్రాక్టు సొమ్ము	కంట్రాక్టు పద్ధతి	ధరాధరు డబ్బు	టెండర్ ఫారముల ఖరీదు డబ్బు	పని పూర్తి చేయుకాలము	దరఖాస్తు తీసుకొన బడుచివరితేది
1.	పెద్ద వాగుపైన చెర్వు నిర్మాణము చిట్టకూడూరు గ్రామము జనగామ తాలూకా వరంగలుజిల్లా	4 62లక్షలు	లమ్‌సమ్	11,550/-	రూ. 10.00	ఒకసంవత్సరము	11-2-71
2.	పాఠశాల్ చెర్వుక్రింద అశోక్ నగర్‌నుండి భానాపూరు పోవు ఆయకట్టు రోడ్డు యొక్క మరమ్మతు మరియు దానిపై క్రాసు డ్రైనేజి వర్కుల నిర్మాణము నర్సంపేట తాలూకా వరంగల్లు జిల్లా	రూ. 3.00లక్షలు	లమ్‌సమ్	రూ. 7,500/-	రూ. 10.00	ఒకసంవత్సరము	11-2-71
3	రెస్టోరింగు తిమ్మయ్య చెర్వు జంగంరెడ్డి గ్రామము సిరిసిల్ల తాలూకా కరీంనగర్ జిల్లా	రూ. 2 19లక్షలు	లమ్‌సమ్	రూ 5475/-	రూ. 10.00	ఒకసంవత్సరము	11-2-71
4.	మెహిదమైదానది బ్రాంచి మీద ఆనకట్ట నవాబుపేట కరీంనగరు తాలూకా మరియు జిల్లా	రూ. 1.384లక్షలు	లమ్‌సమ్	రూ 3460/-	రూ. 10-30	ఒకసంవత్సరము	11-2-71
5.	నాగారము చెఱువు అలుగు వొడెపైన ఆనకట్ట కట్టడము గ్రా॥ గుణపర్తి తా॥ హుజూరాబాదు జి॥ కరీంనగరము	రూ. 1,61,000/-	సమ్‌సమ్	రూ 4020/-	రూ. 10-30	ఒకసంవత్సరము	11-2-71

1 టెండర్లు ది॥ 15-2-71 మధ్యాహ్నము గం॥ 4-30 తీసుకోబడి అదే దినము గం॥ 4-45 తెరువబడును
2. టెండర్ల దస్తావేజు ఫారము వగైరాలు ది॥ 11-2-71 నుండి 15-2-71 వరకు ఆఫీసు పనిచేయు కాలములో (సెలవు దినముల మినహా) పొందవచ్చును. ఇట్టి డబ్బు బ్యాంక్ లేక ట్రెజరి చలానాద్వారా చెల్లించవలెను యెట్టి పరిస్థితుల్లో నైనా బాపసు యివ్వబడదు.

కె. వి. సుబ్బారావు
సూపరింటెండింగ్ ఇంజనీయర్
పి.డబ్ల్యు డి నీటి పారుదల శాఖ వరంగల్

మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు
ఇంజనీరింగ్ విభాగం
నూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయం

రికాల్-చిట్ టెండరు నోటీసు

కాంట్రాక్టు పద్ధతి..... కె-1 ఉజ్జాయింపుగా

1 పని వివరము	2 ధరావతు	3 పనిపూర్తిచేయు వ్యవధి
1. అమీర్‌పేట మరియు యూసుఫ్‌గూడకు ఉప యోగపడు మెయిన్ సివర్ నెం. కె/51 వేయుట రూ 7,500/-		5 నెలలు
2. యూసఫ్‌గూడ, ఇ.ఎస్.ఐ. హాస్పిటల్ మరియు సమీపమునగల పారిశ్రామిక ప్రాంతమునకు ఉప యోగపడు మెయిన్ సివర్ నెం. కె/61 వేయుట రూ. 5,100/-		5 నెలలు

టెండర్లను ఎం. సి. హెచ్. నూపరింటెండింగ్ ఇంజనీరు 11-2-71 తేదీ సాయంకాలం 3-30 గం. వరకు స్వీకరించి అదేరోజు సా. 4 గం. విప్పుతారు. టెండరుదార్ల ప్రతినిధులు హాజరు కావచ్చును.

సేల్సుటాక్సుతో సహా సెట్టు ఒక్కంటికి రూ. 18-54 చెల్లించి దరఖాస్తు ద్వారా వివరమైన టెండరునోటీసు షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లు, ప్లానులు ఎం. సి. హెచ్. నూపరింటెండింగ్ ఇంజనీరు నుండి పొందవచ్చును. ఇట్టి ధరను అదనపు కమిషనర్/కమీషనర్ పేరిట మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి పొందిన చలానును దరఖాస్తుతో జతపరిచి టెండరు డాక్యుమెంట్ల కొరకు అభ్యర్థించవలెను. మినియార్డర్లు చెక్కులు, బ్యాంక్ డ్రాఫ్టులు చెల్లనేరవు. టెండర్లను నిర్దేశింపబడిన ఫారములలో మాత్రమే పూర్తిచేసి కవరులో సీలుచేసి, పైన "టెండర్" అనియు, విప్పబడు తేదీ కూడ తప్పనిసరిగా వ్రాయవలెను.

టెండరు డాక్యుమెంట్ల కోసం దరఖాస్తులు 5-2-1971 తేదీలోగా అందజేయవలెను. తరువాత అందిన టెండర్లు సాధారణముగా పరిశీలించవడవు. టెండరుడాక్యుమెంట్లు 6-2-1971 తేదీ నుండి నూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం. సి. హెచ్. వారి కార్యాలయంలో పని చేయు సమయంలో ధరకు లభిస్తాయి.

ధరావతు డబ్బును పైన నిర్దేశింపబడిన విధముగా చెల్లించి పొందిన చలానును టెండరుతో తప్పనిసరిగా జతపరచి పంపవలెను చెక్కులు, రొక్కము స్వీకరించబడవు.

పైన పేర్కొన్న నిబంధనలను పాటించని టెండర్లు తిరస్కరించబడును.

గెలుపొందిన టెండరుదార్ల నుండి అదనపు సెక్యూరిటీగా కంట్రాక్టు యొక్క 7 1/2% రన్నింగ్ బిల్లుల నుండి మినహాయించు కొనబడగలదు.

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇంత వరకు రిజిష్టరు చేసుకొనని వారు, తగిన డబ్బును చెల్లించి రిజిష్టర్ చేసుకొనవచ్చును.

కారణములు లేకుండా ఎట్టి టెండరుగానీ, ఒక భాగముగానీ లేక అన్ని టెండర్లనుగానీ, తిరస్కరించుహక్కు ఎం సి. హెచ్. నూపరింటెండింగ్ ఇంజనీరు గారికి ఉంటుంది

పైన తెల్పినటువంటి పనులను చేయుటలో టెండరుదార్లకుగల పూర్వానుభవమును కూడా తెలియ జేయవలెను.

ఎం. ఏ. రహీమ్
నూపరింటెండింగ్ ఇంజనీర్
మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైద్రాబాద్

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
టెండరు నోటీసు

ఈ దిగువ పేర్కొనబడిన పనులు చేయుటకు పి.డబ్ల్యు.డి.లో రిజిష్టరైన కంట్రాక్టర్లనుండి మరియు సుప్రసిద్ధ సంస్థల నుండి సీలు చేసిన టెండర్లను దిగువ సంతకము చేసినవారు కోరుచున్నారు

పని వివరము	సుమారు ధర రూ.	ధరావతు (పనియొక్క సుమారుధరలో 2%) రూ	టెండరు ఫారం ధర రూ.	పని పూర్తి చేయు వ్యవధి
1. రామగుండం 5/డి సెక్షన్ వద్ద చిల్లర పనులు, మెయిన్ డినెన్సు మరియు మరమ్మతులు చేయుట.	50,000/-	1,000/-	10/-	కంట్రాక్టు ఇచ్చిన ఒక సంవత్సరములో
2. రామగుండం 6/డి సెక్షన్ వద్ద చిల్లర పనులు, మెయిన్ డినెన్సు మరియు మరమ్మతులు చేయుట.	80,000/-	1,600/-	10/-	కంట్రాక్టు ఇచ్చిన ఒక సంవత్సరములో

(1) టెండర్లు 26-2-1971 వరకు స్వీకరించబడును.
(2) టెండర్లు 1-3-1971 మధ్యాహ్నం 12 గం. విప్పబడును
(3) షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లు మున్నగు వివరాలతోపాటు టెండరు ఫారములను 25-2-1971 తేదీవరకు పనిచేయు వేళలో ఉ 10 నుండి సా. 5 గం.వరకు పైన నిర్దేశింపబడిన ధరను చెల్లించి దిగువ పేర్కొనబడిన కార్యాలయములలో పొందవచ్చును:- పే మాస్టర్, ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం పోస్టు ఆ ప్ర; లేక డివ్యూటి జనరల్ మేనేజరు, ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, బెల్లంపల్లి; లేక అసిస్టెంట్ పే మాస్టర్, ఎల్లందు కాలరీస్, ఎల్లందు; లేక అసిస్టెంట్ పే మాస్టర్, మందమర్రి డివిజన్, మందమర్రి; లేదా అసిస్టెంట్ పే మాస్టర్ రామగుండం డివిజన్, రామగుండం; లేదా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, మెహర్ మంజిల్, పోస్టు బాక్సు నెం. 18, ఖైరతాబాదు పోస్టు, హైద్రాబాదు-4 (ఆ. ప్ర)
(4) ధరావతు డబ్బును నగదు రూపమున గానీ లేక ప్రభుత్వ సెక్యూరిటీల రూపమున గానీ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ పేరిట దిగువ పేర్కొనబడిన అధికారులలో ఎవరికైనను చెల్లించవచ్చును పే మాస్టర్, కొత్తగూడెం కాలరీస్; డివ్యూటి జనరల్ మేనేజర్, బెల్లంపల్లి; అసిస్టెంట్ పేమాస్టర్ ఎల్లందు కాలరీస్; అసిస్టెంట్ పే మాస్టర్ మందమర్రి డివిజన్, మందమర్రి; అసిస్టెంట్ పే మాస్టర్, రామగుండం డివిజన్, రామగుండం; అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్, మెహర్ మంజిల్, ఖైరతాబాదు. హైద్రాబాదు-4

ధరావతు చెల్లించిన రశీదు లేక సెక్యూరిటీల పత్రములు టెండరుతో జతపరిచి, అట్టి విషయమును సీలుచేసిన కవరుపై వ్రాయవలెను. ఆ విధంగా పంపని టెండర్లు ఆమోదించబడవు.
(5) గనుల ప్రాంతము మరియు అభివృద్ధి ప్రాంతములకు సంబంధించి, మినిమమ్ వేజెస్ చట్టం ప్రకారం కాంట్రాక్టు యొక్క సాధారణ షరతులలోని 24వ క్లాజు మరియు అపెండిక్సు 'ఎ'లో నవరించబడిన రేట్లను కంట్రాక్టర్లు గమనించాలని ప్రత్యేకముగా కోరుచున్నాము. (కంట్రాక్టర్లు, తమ రేట్లు రెండు ప్రాంతాలకు సరిపడని పక్షంలో అట్టి పనులు అభివృద్ధి చెందిన ప్రాంతములోనివిగా భావించి, తాము చేయు పనుల ప్రాంతము గనుల ప్రాంతమైన సమయమునకు ఎంత శాతం రేటు అడగముగా కోరెదరో తెల్పవలెను)
(6) కారణములు తెల్పకుండా ఎట్టి టెండరునైనను పూర్తిగా గానీ లేక దాని ఒక భాగమును గానీ స్వీరించుటకు లేక అన్ని టెండర్లను తిరస్కరించుటకు ఈ దిగువ సంతకము చేసిన వారికి హక్కు ఉండగలదు.
(7) టెండరు షెడ్యూలుతోపాటు లభించు రిజిస్ట్రేషను ఫారంను పూర్తి చేస్తూ, కంట్రాక్టర్లు తమ పేరును సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో రిజిష్టరు చేసుకొని, అట్టి ఫారమును టెండరుతో జతపరిచి పంపవలెను.

ది జనరల్ మేనేజర్
ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
పోస్టు: కొత్తగూడెం కాలరీస్,
(ఆంధ్ర ప్రదేశ్)

వరంగల్ జిల్లాలో వెట్టి పైరులకు తీవ్ర నష్టం

సహాయక చర్యలు గైకొంటున్నట్టు అధికార ప్రతినిధి ప్రకటన

వరంగల్, ఫిబ్రవరి 1 (పి.టి.ఐ)

ఈ సంవత్సరం వరంగల్ జిల్లాలో ములుగు, జనగామ తాలూకాలు మినహా మిగతా ప్రాంతంలో రాబీ, ఖరీఫ్ పంటలు నంతృప్తికరంగానే ఉన్నట్లు తెలుస్తోంది.

జిల్లాలోని పంటలను గూర్చి సమీక్షిస్తూ 2,82,810 ఎకరాలలో సాగుచేసిన జొన్న పంట పూర్తిగా నష్టమై పోయిందనీ, 33,670 ఎకరాలలో సాగుచేసిన ఉలవ పంట స్థితికూడా దాదాపుగా అలాగే ఉన్నదనీ ప్రభుత్వం అధికార ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

ఈసంవత్సరం జిల్లాలో రాబీ పంటలు 68,236 ఎకరాలకు బదులు 23,672 ఎకరాలలో మాత్రమే సాగుచేయ వీలుకలిగిందని ఆయన చెప్పారు.

రాబీ జొన్న పంట నష్టమైపోవటానికి కారణం గత సెప్టెంబరు నెలలో అవసరమైనంతగా వర్షాలులేకపోవటమేనని ఆయన అన్నారు.

నష్టమైన రాబీ పంటల విషయంలో ప్రత్యేకంగా శీను రెమిషన్‌కు ఏర్పాట్లు జరుగుతున్నాయనీ అయితే రాబీ పంటలన్నింటికీ ఒకేరీతిగా రెమిషన్ సాధ్యం కాదనీ అక్కడక్కడ కొన్నిప్రాంతాలలో మొక్కజొన్న, మిరప, పొగాకు పేరు సెనగ చేలు వచ్చగానే కనబడుతున్నాయనీ ఆయన చెప్పారు.

జిల్లాలో మెట్టపంటలు నష్టమైన ప్రాంతాలలో శీనురెమిషన్‌కై ప్రభుత్వానికి విజ్ఞప్తి పంపటం జరిగిందనీ, పంటలు నష్టమైన మహబూబాబాద్, జనగామ్,ములుగు తాలూకాలలో సహాయక చర్యలకై ప్రయత్నాలు జరుగుతున్నాయనీ ఆయన వెల్లడించారు.

భారతీయ విద్యపట్ల అమెరికాలో ఆసక్తి

మదరాసు, ఫిబ్రవరి 1

"అమెరికాలో విశ్వవిద్యాలయాలవారు పండితులూ, భారత విజ్ఞానార్జనపట్ల ఇది వరకెన్నడూ లేనంతగా శ్రద్ధ చూపుతున్నారు. ఈ రెండుదేశాల మధ్య సాంస్కృతిక సంబంధాల వృద్ధికి ఇది చాలా ఉపయోగపడుతుంది " అని అమెరికన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ స్టడీస్ ఉపాధ్యక్షుడు డాక్టర్ రిచర్డ్ ఎల్. పార్క్ గురువారంనాడు అమెరికన్ సాంస్కృతిక కేంద్రంలో ప్రసంగిస్తూఅన్నారు

డాక్టర్ పార్క్ మిచిగన్ యూనివర్శిటీలో రాజకీయ విభాగం అధిపతి ఈ రెండు దేశాలలోని ప్రసిద్ధ పండితులు తరచు తమ అభిప్రాయాలను కరస్పరం తెలుపుకొంటున్నారని ఆయన చెప్పారు

గత కొన్ని సంవత్సరాలుగా అమెరికన్ విశ్వవిద్యాలయాలలో భారతీయ విజ్ఞానబోధన పెరుగుతూ వచ్చిన తీరును సమీక్షిస్తూ ప్రాచీన ఆధునిక భారతీయ విజ్ఞాన బోధనలో అమెరికన్ విశ్వవిద్యాలయాల ఆధ్యయనానికి శాస్త్రీయ దృక్పథం ఏర్పడిందని, భాషాశాస్త్రవేత్తలు అనేక భారతీయ భాషలను నిజంగా ఉపయోగిస్తున్నారని ఆయన అన్నారు.

1948లో డాక్టర్ నార్మన్ బ్రౌన్ పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలో సంస్కృత పీఠాన్ని ఏర్పాటు చేయటంతో ఈ నూతన దృక్పథం ప్రారంభమైనదని ఈయన అన్నారు. ఆ తరువాత సాంఘిక శాస్త్రాలు. కళల బోధనను బెర్కిలీ కార్నెల్. షికాగో, కొలంబియా, విస్కాన్సిన్, కెన్సస్ విశ్వ విద్యాలయాలలో ప్రవేశపెట్టారు.

రాక్‌ఫెలర్, ఫోర్డ్ ఫౌండేషన్ వంటి వితరణ సంస్థలు భాషాధ్యయన సంబంధమైన శాస్త్రీక నకలు జరపటానికి ధన సహాయం అందించి తోడ్పడుతున్నాయి. ఈ నకలు అంతర్జాతీయ సంబంధాల వృద్ధికి తోడ్పడుతున్నాయి. అని డాక్టర్ పార్క్ అన్నారు.

డాక్టర్ పార్క్ ప్రస్తుతం ఆసియా అధ్యయన సంఘంలో సభ్యులు (ఈ సంఘాన్ని ఇదివరకు దూరప్రాచ్య సంఘం అనేవారు).

మొదట పూనాలోనూ ఆ తరువాత కలకత్తా, ఢిల్లీలోనూ, ఇటీవలనే మదరాసులోనూ ఏర్పాటయిన అమెరికన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ స్టడీస్ శాఖలు ఉభయ దేశాలలోని పండితులకు తోడ్పడినవని ఆయన అన్నారు.

యు ఎస్. ఐ. ఎస్. కల్చరల్ ఆఫీసర్ మెరిల్ ఎస్. మిల్లర్ స్వాగతం చెప్పారు.

ప్రభుత్వ ముద్రణాలయ సిబ్బంది సమస్యల పరిష్కారానికై విజ్ఞప్తి

కర్నూలు, ఫిబ్రవరి 1

రాష్ట్ర ప్రభుత్వప్రెస్ ఉద్యోగులసంఘం కార్యవర్గ సమావేశం సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్ నిజామొద్దీన్ అధ్యక్షతన ఈనెల 21వ తేదీన ఇక్కడ జరిగినది.

హైదరాబాద్ సెంట్రల్ ప్రెస్ కార్మికులు మరియు పాఠ్యపుస్తకాల ముద్రణాలయ కార్మికులుకలసి వారి న్యాయమైనకోర్కెలు సాధించుకొనేందుకు ఎన్నో పర్యాయములు మేనేజిమెంటుతోను ప్రభుత్వంతోను సంప్రదింపులు జరపినదికాని ఇటు మేనేజ్‌మెంట్‌గాని అటు గవర్నమెంటు కాని సమస్యలు పరిష్కరించనందున తుది నిర్ణయంగా కార్మికులు నిరాహారదీక్షలకు పూనుకున్నారు కర్నూలు ప్రభుత్వ ప్రెస్ కార్మికుల సమస్యలు కూడా హైదరాబాదు ప్రభుత్వ ప్రెస్సుల కార్మికులతోబాటు చిరకాలముగా అపరిష్కృతంగా ఉన్నవి. కావున ప్రస్తుతము సెంట్రల్ ప్రెస్ కార్మికులు చేబట్టిన నిరాహార దీక్షలకు మద్దతును ప్రకటిస్తూ, అలవెన్సులు తదితర అనేక సమస్యల సాధనకొరకు సెంట్రల్ ప్రెస్ కార్మికులు చేపట్టబోయే యెటువంటి చర్యలోనైనా పాలొనాలని యీ సమావేశంలో తీర్మానించారు. ప్రభుత్వము వెంటనే ప్రెస్‌కార్మికులతో సంప్రదింపులు జరిపి సమస్యలు పరిష్కరించవలయునని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సమావేశంలో విజ్ఞప్తి చేసారు.

ఇరాక్‌లో విదేశీ విలేకరుల వార్తల సెన్సార్ పద్ధతిరద్దు

బాగ్దాద్, ఫిబ్రవరి 1 (ఎ ఎఫ్ పి)

ఇరాక్‌లోఉన్న విదేశీ పత్రికావిలేకరులు తమ పత్రికలకు పంపించే వార్తలను సెన్సార్‌చేసే పద్ధతికి స్వస్తిచెబుతున్నట్టు ఇరాక్ సమాచార శాఖమంత్రి నిన్న ప్రకటించారు.

విదేశీ పత్రికావిలేకరులకు కొత్త నదుపాయాలు కల్పించడానికి కూడా ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారశాఖమంత్రి వసిక్ అల్‌కమాలి విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

గుజరాత్‌లో నాలుగు పార్టీల ఘోటు విఫలం

ఉభయ కాంగ్రెసులను ఓడించడానికి జనసంఘం ఎస్. ఎస్. పి. ల సంకల్పం

అహమదాబాద్, ఫిబ్రవరి 1 (యు. ఎన్. ఐ)

గుజరాత్‌లోని మొత్తం 24 లోక్‌సభ స్థానాలకు ఎన్నికల నిర్దుబాట్లు చేసుకుని ప్రతిపక్ష కాంగ్రెసు, స్వతంత్ర పార్టీలు రెండు పోటీ చెయ్యాలని నిర్ణయించుకోవడంతోనూ, ఈపరిస్థితిలో ఏకాకి ఎన్నికల పోటీకి పూనుకొనాలని జనసంఘం, సంయుక్త సోషలిస్టు పార్టీలు దేనికది నిర్ణయించుకోవడం తోనూ, గుజరాత్ రాష్ట్రంలో నాలుగు పార్టీల సంఘటన విఫలమైనది.

అదేవిధంగా అధికారకాంగ్రెసు, ప్రజాసోషలిస్టు పార్టీల మధ్య కుదిరిన ఎన్నికల ఒప్పందానికి కూడా అదేగతి పట్టనది. రాష్ట్రంలో వామపక్ష ఐక్యసంఘటన నిర్మాణానికి జరిగిన యత్నంకూడా విఫలమైనది.

ఒకదశలో మితవాద కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ, సంయుక్త సోషలిస్టు పార్టీ ప్రజాసోషలిస్టు పార్టీ రిపబ్లికన్ పార్టీలు వామపక్ష సంఘటన ఏర్పాటు చేసి రెండు రకాల కాంగ్రెసు పార్టీలను ఓడించడానికి సంకల్పించారు కాని ప్రయత్నం ఫలించలేదు

ఇప్పుడు ప్రతిపక్షకాంగ్రెసు రాష్ట్రంలో 18 లోక్‌సభ స్థానాలలో పోటీ చేస్తున్నది. స్వతంత్ర పార్టీ ఏడు స్థానాలలో పోటీ చేస్తున్నది. ఒక్క స్థానంలో (బరోడా) ఈ ఉభయ పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ ఉంటుంది. స్వతంత్ర పార్టీ అభ్యర్థులిద్దరు ఇండిపెండెంట్లుగా పోటీచేస్తారు. అందులో ఒకరు ప్రతిపక్ష కాంగ్రెసు ఎన్నికల గుర్తును తీసుకుంటారు. మరొకరు ఇండిపెండెంటు గుర్తును తీసుకుంటారు

జనసంఘం వస్తుతః నాలుగు నియోజక వర్గాల అభ్యర్థులను ఎంపిక చేసినది. మరో నాలుగు నియోజక వర్గాలలో పోటీ చెయ్యడానికి ప్రయత్నిస్తున్నది. నిన్న పీరు చేసిన ప్రకటనను అనుసరించి ప్రతిపక్ష కాంగ్రెసు అభ్యర్థులపై రెండు చోట్ల, స్వతంత్ర పార్టీ అభ్యర్థులపై రెండు చోట్ల పీరు పోటీ పెట్టారు ప్రతిపక్ష కాంగ్రెసు అభ్యర్థులపై మరో రెండు చోట్ల ఎస్.ఎస్. పి. కూడా పోటీ పెట్టనున్నది. అయితే జనసంఘం, సంయుక్త సోషలిస్టు పార్టీలు రెండూ 22 లోకసభ నియోజక వర్గాలలో ఉభయ కాంగ్రెసులనూ ఓడించవలసినదిగా పార్టీ కార్యకర్తలను ఆదేశించాయి బరోడా నియోజక వరంలో ప్రజాసోషలిస్టు పార్టీ నాయకుడు నసర్ మెహతాను, అహమదాబాద్ నియోజక వర్గంలో ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ ఇందులాల్ యాజ్ఞిక్‌ను బలపరచవలసినదిగా కూడా వీరు తమ కార్యకర్తలను ఆదేశించారు.

మితవాద కమ్యూనిస్టుపార్టీ, భావనగర్ నియోజకవర్గంలోనూ. మార్క్సిస్టుకమ్యూనిస్టు పార్టీ అహమదాబాద్ నియోజక వర్గంలోనూ ఒక్కొక్క సీటుకు మాత్రమే పోటీ చెయ్యాలని తలపెట్టాయి.

సూరత్, సురేంద్రనగర్, రాజకోట్, జామ్‌నగ్ నియోజక వర్గాలలో అధికార కాంగ్రెసు అభ్యర్థులను మితవాద కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తుంది

ఆయా నియోజక వర్గాలలో పోటీ చేస్తున్న ఆయా పార్టీల ప్రముఖనాయకుల పేర్లు ఈ దిగువ విధంగా ఉన్నాయి:-

శ్రీ మొరార్జీ దేశాయి-సూరత్, శ్రీ ఎస్ కె. పాటిల్-బనస్కాంతా, శ్రీ ఫతేసింగ్ రావు గైక్వాడ్-బరోడా, శ్రీ మనూభాయి పటేల్-దభోయి (అందరూ ప్రతిపక్ష కాంగ్రెసు నాయకులు), శ్రీ ఎం. ఆర్ మసానీ-రాజ్‌కోట్, శ్రీ పీలూమోడి-గోధ్ర శ్రీ హెచ్. ఎం పటేల్-ధరూకల (అందరూ స్వతంత్ర పార్టీ నాయకులు), డాక్టర్ జీవరాజ్ మెహతా-అమ్రేలి, డాక్టర్ రసిక్‌లాల్ పారిఖ్-సురేంద్ర నగర్, శ్రీ గోవర్ధన్‌దాస్ చోభావాలా-సూరత్, శ్రీ జస్వంత మెహతా-భావనగర్ శ్రీ ఎస్. ఆర్. మహీదా - ఆనంద్ (అందరూ అధికార కాంగ్రెసు నాయకులు) శ్రీ ఇందులాల్ యాజ్ఞిక్-అహమదాబాద్, ప్రగందర మహారాజు మేఘరాజ్‌జి - సురేంద్రనగర్ (ఉభయులు ఇండిపెండెంట్లు), శ్రీ నసర్ మెహతా - బరోడా (పి.ఎస్.పి), శ్రీ దినకర్ మెహతా-అహమదాబాద్ (సి.పి.ఎమ్.)

సురేందర్‌నగర్‌లో 60వేలు విలువగల వస్తువుల దోపిడీ

జమ్షెడ్పూర్, ఫిబ్రవరి 1 (పి టి ఐ)

ఇక్కడకు సమీపంలోగల సురేందర్ నగర్‌లో ఒక కంట్రాక్టరు సంస్థపై జనవరి 29 రాత్రి 15 మంది సాయుధులైన బందిపోట్లు దాడిచేసి సుమారు 60వేల రూపాయల విలువగల రాగిరేగి. తదితర వస్తువులను దోచుకుపోయారు.

దుండగులు ఒక వాహనంలో వచ్చి, రివాల్వర్లు తుపాకులతో భయపెట్టి పై సామగ్రిని దోచుకుపోయారు.

ఉత్తరప్రదేశ్‌లో రహస్యంగాఆయుధాలు తయారుచేస్తున్న ఫ్యాక్టరీ

అలహాబాద్, ఫిబ్రవరి 1 (యు.ఎన్.ఐ)

అలహాబాద్ పోలీసులు నిన్న బక్సానా అనే గ్రామంలో నాటు విస్ఫోటకం తయారు చేస్తున్న ఒక ఫ్యాక్టరీపై దాడిచేశారు.

ఐదు విస్ఫోటక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు కొన్ని తూటాలను యంత్ర పరికరాలనుకూడా స్వాధీనం చేసుకున్నట్టు నూపరింటెండెంట్ శ్రీ ఎస్. పి. గోయల్ ప్రకటించారు.

ఈ సందర్భంగా ఇద్దరిని అరెస్టు చేశారు.

బహిరంగ ప్రకటన

హైద్రాబాదుమున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన అమీర్‌పేట మరియు సోమాజిగూడ మున్సిపల్ మార్కెట్లలో ఖాళీగా ఉన్న కొన్నిస్టాల్సు అద్దెకు ఇవ్వబడును.

అభిలాషగలవారు అసిస్టెంట్ ఎస్సెసర్ అండ్ కలెక్టర్ ఎం.సి హెచ్ సర్కిల్ నెం. 6 ఖైరతాబాదు గారిని అభ్యర్థించవచ్చును దీనికి సంబంధించిన నియమనిబంధనలను ఎం.సి.హెచ్. సర్కిల్ కార్యాలయములో పనిచేయు రోజులలో ఉదయం 10-30 నుండి సాయంకాలం 5 గం. మధ్య పొందవచ్చును.

సం॥ అసిస్టెంట్ ఎస్సెసర్
అండ్ కలెక్టర్
సర్కిల్ నెం 6 ఎం.సి.హెచ్

వర్ధమాన దేశాలనుండి ఎగుమతులు తగ్గినట్లు సమితి సంఘం వెల్లడి

బాంకాక్, ఫిబ్రవరి 1 (ఎ పి)

ఎగుమతుల విషయంలో ఆసియా ఖండంలోని వర్ధమానదేశాలు 1969 సంవత్సరంలో గొప్ప అభివృద్ధి సాధించాయి కాని ప్రపంచ దేశాల మొత్తం ఎగుమతులలో ఈదేశాల వాటామాత్రం తగ్గినది

సమితి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఆసియా-దూరప్రాచ్య దేశాల ఆర్థిక వ్యవహారాల కమిషన్ ఈమండలంలోని దేశాల వాణిజ్యం, వాణిజ్య విధానాల గురించి రూపొందించిన నివేదికలో పై విధంగా చెప్పారు

ఆసియా - దూరప్రాచ్య దేశాల ఆర్థిక వ్యవహారాల కమిషన్ తాలూకు వాణిజ్య విషయాల ఉపసంఘం ఈనెల 16వ తేదీ నుండి తొమ్మిది రోజులపాటు ఇక్కడ జరిపే సమావేశాలలో ఆ నివేదికను సమర్పిస్తారు.

1968 సంవత్సరం ప్రారంభం నుండి 1969 వరకు, 1970 మొదటి ఆరుమాసాలవరకు కూడా ప్రపంచ దేశాల ఎగుమతులు క్రమంగా పెరుగుదల చూపినవనీ, ప్రపంచ దేశాల మొత్తం ఎగుమతులలో సంపన్న దేశాల వాటా 1970 మార్చి నెలలో 80 శాతం కాగా, అదే సంవత్సరము జూన్‌నెలలో ఆసంఖ్య 80పాయింట్ 7 శాతానికి పెరిగినదని ఆనివేదిక తెలుపుతున్నది.

సమీపకాలంలో వర్ధమాన దేశాలనుండి ఎగుమతులు, ప్రపంచ దేశాల మొత్తం ఎగుమతులలో ఐదింట ఒక వంతుకన్న తగ్గిపోయినవి.

ఆసియా ఖండంలోని వర్ధమాన దేశాల నుండి ఎగుమతులు 1969 సంవత్సరంలో 9 పాయింట్ 2 శాతం కాగా 1970 మార్చిలో 8 పాయింట్ 7 శాతానికి తగ్గినట్లు ఆ నివేదిక తెలుపుతున్నది.

ఎన్నికలలో పోటీ చేయనని సుబ్రహ్మణ్యం పునరుద్ఘాటన

కోయంబత్తూర్, ఫిబ్రవరి 1 (పి టి ఐ)

లోక్‌సభ అర్ధాంతరఎన్నికలలో తాము పోటీ చేయబోవడంలేదని తమ నిర్ణయంలో మార్పులేదని అధికార కాంగ్రెసు నాయకుడు సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ పునరుద్ఘాటించారు

తమిళనాడు అధికార కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో డి ఎం.కెతో పార్టీ చేసుకున్న ఎన్నికల ఒప్పందంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. వారు సుబ్రహ్మణ్యాన్ని కోయంబత్తూరు నుండి పోటీ చేయవలసినదిగా కోరారు.

జనపనార పరిశ్రమ కార్మికుల కరువుభత్యం 12రూపాయలు హెచ్చింపు

కలకత్తా, ఫిబ్రవరి 1 (యు.ఎన్ ఐ)

జనపనార మిల్లుల కరువు భత్యాన్ని నెలకు 12 రూపాయలచొప్పున హెచ్చించినట్లు భారత జనపనార మిల్లుల యజమానుల సంఘం వర్గాలవల్ల తెలిసింది.

కార్మికులకు ఇకపై 106 రూపాయల 10 పైసల కరువుభత్యం లభిస్తుంది దీని వల్ల పరిశ్రమకు నెలకు అదనంగా 28 లక్షలు ఖర్చవుతుంది.

జనపనార పరిశ్రమ వేతనాల కమిటి ఇటీవల జరిపిన సమావేశంలో కార్మికుల కరువుభత్యం పెంచాలని నిర్ణయం గైకొన్నారు.

చైనాదౌత్య ప్రతినిధి కెనడా చేరిక

మాంట్రియల్, ఫిబ్రవరి 1 (ఎ,ఎఫ్.పి)

కెనడాలో చైనాప్రభుత్వ ప్రథమదౌత్య ప్రతినిధిగానియమితులైనహ్సూచుంగ్-పూ నాయకత్వాన చైనా ప్రతినిధివర్గంనిన్న మాంట్రియల్ చేరుకున్నది.

హ్సూచుంగ్-పూ 'ఛార్జిడ్' అఫైర్స్ హోదాతో దౌత్య ప్రతినిధిగా ఉంటారు. రానున్న వేనవిలో పూర్తి హోదాగల రాయబారిని చైనా ప్రభుత్వం నియమిస్తుంది.

చైనా ప్రతినిధివర్గంరాక సందర్భంగా విమానాశ్రయంలో కట్టుదిట్టమైన రక్షణ ఏర్పాటు చేసారు.

నగర వరద బాధితుల సహాయకార్యక్రమాలకు నిధులమంజూరుపట్లహర్షం

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (పి టి.ఐ.)

జంటనగరాల వరదబాధితుల సహాయ కార్యక్రమాల కోసం కేంద్రప్రభుత్వం 4 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు చేయడంపట్ల అధికార కాంగ్రెస్ నగరశాఖ అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ, రాజ్యసభ సభ్యుడు శ్రీ అక్బరలీఖాన్ వేర్వేరు ప్రకటనలలో తమ హర్షాన్ని వ్యక్తపరిచారు

ఈమొత్తం సహాయకార్యక్రమాల కోసం సరిపోదనీ ప్రాంతీయ సంఘంనిధులనుండి కూడా ఇంతే మొత్తాన్ని కేటాయించాలని శ్రీ సత్యనారాయణ విజ్ఞప్తి చేసారు.

వరదబాధితుల సహాయకార్యక్రమాలకు గాను ప్రభుత్వం నిధుల మంజూరు చేసినందుకు ప్రధానికీ, రాష్ట్రపతి ముఖ్యమంత్రికి శ్రీ అక్బరలీఖాన్ కృజ్ఞతలు తెలిపారు.

సివిల్ ఎవియేషన్ శాఖ

వారణాసి, అహ్మదాబాదు మరియు బేగంపేటలోగల సివిల్ విమానాశ్రయములలో విమాన ప్రయాణీకులకు అవసరమగు దిగువ తెల్పబడిన వస్తువుల విక్రయమునకు సౌల్సును ఏర్పాటు చేయుటకు అనుభవంగల కంట్రాక్టర్ల నుండి టెండర్లు విడివిడిగా కోరబడుచున్నవి: పుస్తకములు పత్రికలు సిగరెట్లు, పొగాకు, గాజుఆలంకరణసామగ్రి. దంతవస్తుసామానులు, ఫ్యాన్సీ మరియు నావెల్టీ వస్తువులు. పేయింటింగులు మరియు విమాన ప్రయాణీకులకు అవసరమగు ఇతర వస్తువుల వ్యాపారమునకు అవసరమైన వసతి సౌకర్యము, లైసెన్సు జారీ చేయబడుటకు నియమనిబంధనలు, ప్రాయపరచిన అగ్రిమెంటుయొక్క నమూనా, లైసెన్సు వివరములున్నగు వానితోపాటు నిర్దేశింపబడిన టెండరు ఫారములను రూ, 4/- చెల్లించి ఆయా ఏయిరోడ్రోమ్ ఆఫీసర్ల నుండి పొందవచ్చును.

ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు, ఆస్తి మున్నగువాని గురించి అఫిడవిట్ ధరావతుగా రూ. 100/- డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఎవియేషన్. న్యూఢిల్లీ) పేరిట ఢిల్లీలోనిఎట్టి షెడ్యూల్డు బ్యాంకులో చెల్లించి పొందిన బ్యాంకు డ్రాఫ్టులను టెండరుతో జతపరచి పంపవలెను. గెలుపొందని టెండరుదార్లకు ఇట్టి ధరావతు తిరిగి చెల్లించబడును. టెండర్లు విడివిడిగా సీలుచేసి, కవర్లపై "వారణాసి/అహమదాబాదు/బేగంపేట సివిల్ ఏయిరోడ్రోముల వద్దటి ఆర్. స్టాల్ కొరకు టెండరూ అని స్పష్టముగా వాని డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఎవియేషన్, ఈస్టు బ్లాక్ నెం. 2, న్యూ రామకృష్ణాపురం, న్యూఢిల్లీ-22వ వారి కార్యాలయంలోగల శ్రీ జి ఎస్. గప్తా. డివ్యూటీ డైరెక్

క్రీడాభూమి

జాతీయ సాఫ్ బాల్ ఛాంపియన్ షిప్ ఆంధ్రప్రదేశ్ కైవసం

లక్నో, ఫిబ్రవరి 1 (పి. టి. ఐ)

ఆంధ్రప్రదేశ్ జట్టుకు మహారాష్ట్రకు నిన్న ఇక్కడ జరిగిన నాలుగవ జాతీయ సాఫ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలో ఆంధ్రప్రదేశ్ గెలిచినది. స్కోరు 5-3.

మహిళల పోటీలో మహారాష్ట్ర జట్టు రాజస్థాన్‌ను ఓడించినది

వెస్ట్ ఇండీస్‌కు భారత క్రికెట్ జట్టు పయనం

బొంబాయి ఫిబ్రవరి 1 (పి.టి.ఐ.)

వెస్ట్ ఇండీస్‌లో పర్యటనకై భారత క్రికెట్ జట్టు ఎయిర్ ఇండియా విమానంలో లండన్‌కు బయలుదేరి వెళ్ళినది.

16 మంది ఆటగాళ్ళుగల యీ జట్టుకు పటౌడీ కెప్టెన్.

మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా పై ఇంగ్లాండ్‌కు 235 పరుగుల ఆధిక్యత

అడెలాయిడ్, ఫిబ్రవరి 1 (రాయిటర్)

మొదటి ఇన్నింగ్స్‌లో 235 పరుగుల ఆధిక్యత సంపాదించుకున్న ఇంగ్లాండ్ జట్టు నేడు ఆటముగింపు సమయానికి రెండవ ఇన్నింగ్స్‌లో 47 పరుగులు చేసినది అంతకుముందు ఆస్ట్రేలియాజట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 235 పరుగులు చేసినది.

ఆస్ట్రేలియా-ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న ఆరవ క్రికెట్ టెస్టులో నేడు మూడవరోజు.

తూర్పు బెంగాల్ జట్టు డురాండ్ ఫుట్‌బాల్ ఫైనల్స్‌కు చేరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (పి. టి. ఐ)

కలకత్తాకు చెందిన తూర్పు బెంగాల్ జట్టు డురాండ్ ఫుట్ బాల్ టోర్నమెంట్ ఫైనల్స్‌కు చేరినది

మఫత్‌లాల్‌జట్టుతో నేడు జరిగిన సెమిఫైనల్ ఆటలో తూర్పు బెంగాల్‌జట్టు ఎంతో నైపుణ్యం ప్రదర్శించినది.

రేపు మోహన్ బగాసిజట్టుకు మహమ్మడన్ స్పోర్టింగ్ క్లబ్ జట్టుకు మధ్య జరిగే సెమిఫైనల్స్ ఆటలో గెలిచిన జట్టుతో తూర్పు బెంగాల్ జట్టు ఫైనల్స్ ఆట ఆడవలసి ఉంటుంది.

తూర్పుఆఫ్రికా క్రికెట్ జట్టు యీనెల 7 న హైదరాబాద్ రాక

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (యు ఎన్ ఐ)

భారతదేశంలో తొలిసారిగా వర్షపడుతున్న తూర్పుఆఫ్రికా క్రికెట్‌జట్టు నైరోబీ టింఖానా యీ నెల 7, 8 తేదీలలో హైదరాబాద్‌లోని లాల్‌బహాద్దుర్ స్టేడియంలో హైదరాబాద్ బ్లూస్‌జట్టుతో ఆడుతుంది

బొంబాయిలో రెండుఆటలలోను అహమ్మదాబాదులోని ఒక ఆటలోను కూడా నైరోబీజట్టు పాల్గొంటున్నది.

ఎయిర్ ఇండియా క్రికెట్ క్లబ్, హైదరాబాద్ బ్లూస్ కలసి యీవర్యటనను ఏర్పాటుచేసాయి.

హైదరాబాదు బ్లూస్ జట్టుకు చెన్నై ఆటగాడు అబ్బాస్ అలీబేగ్ నాయకత్వం వహిస్తాడు. నుల్తాన్ సలీమ్ మనోహర్ శర్మ, కలీముల్‌హక్, మంతాజ్‌హుస్సేన్ నౌషిర్ మెహతా ప్రేమ్‌కుమార్, అబ్దుల్ హమీద్, రషీద్ మీర్జా, అబ్దుల్ జబ్బార్, నయీద్ అహమ్మద్ హాకీయ హైదరాబాద్ జట్టులో ఉన్నారు.

మహిళల జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్ తిరిగి పంజాబ్ కైవసం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (యు ఎన్ ఐ)

నేడిక్కడ తిరిగి జరిగిన ఫైనల్స్ ఆటలో పంజాబ్‌జట్టు, మహారాష్ట్రజట్టును 4-2 స్కోరుతో ఓడించింది. మహిళల జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్‌ను నిలబెట్టుకున్నది.

నిన్న యీరెండు జట్లకు జరిగిన ఫైనల్స్ ఆట "డ్రా" అయినది

1966లో చండీగఢ్‌లో జరిగినఆటలో ఛాంపియన్‌షిప్ గెలుచుకున్న పంజాబ్ జట్టు ఆట విరామ సమయానికి రెండు గోలులుచేసినది. అనంతరం జరిగిన ఆటలో రెండుజట్లు చెరి రెండు గోలులు చేసాయి.

అధికార కాంగ్రెస్‌కు సి.పి.ఐకి పొత్తు కుదురని స్థితి

(1 వ పేజీతరువాయి)

బాట్లు పొసగలేదు.

జాతీయ సంఘటన పార్టీలు ప్రతిపక్ష కాంగ్రెస్; స్వతంత్ర జనసంఘ్, ఎస్. ఎస్. పి. మధ్య బాలావరకు సీట్ల కేటాయింపు జరిగింది

ఆంధ్ర ప్రాంతంలో కొన్ని స్థానాలు పరిష్కారం, ఇంకా జరుగ వలసిఉన్నది

ప్రతిపక్ష కాంగ్రెస్‌కు కేటాయించిన 12 స్థానాలలో నంద్యాల సంసరావుపేట తప్ప తక్కిన స్థానాలకు అభ్యర్థుల ప్రకటన జరిగింది శ్రీ పి వెంకట సుబ్బయ్య రాజీనామా వల్ల నంద్యాల స్థానం అదే ఉండిపోయింది. బుధవారంనాడు నిర్ణయం జరుగవచ్చు.

స్వతంత్రపార్టీ 8 సీటులకు అభ్యర్థులను ప్రకటించినది. గుంటూరుకు ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు శ్రీ రంగా శ్రీకాకుళంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. శ్రీమతి రంగా ఒంగోలు నుండి శ్రీ పి అంకినీడు ప్రసాదరావుకు వ్యతిరేకంగా పోటీ చేస్తున్నారు

జనసంఘ్ ఆంధ్రలో కాకినాడ, గుంటూరు, నెల్లూరు, తెలంగాణాలో నిజామాబాదు, వరంగల్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినది. గుంటూరు నుండి అఖిల భారత జనసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ జె. యజ్ఞనారాయణ ఎం ఎల్ ఎ పోటీచేస్తున్నారు

జాతీయ సంఘటన పార్టీల మధ్యస్థానాల కేటాయింపుపై గుంటూరు, నెల్లూరు విషయంలో స్వతంత్ర పార్టీ జనసంఘ్‌మధ్య వివాదం పరిష్కారం కావలసి ఉన్నది. జనరల్ ఎన్నికల రంగంలో తొలిసారిగా ప్రవేశించిన తెలంగాణా ప్రజాసమితి మొత్తం 14 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినది.

పోటీ చేయరాదని సి. బి గుప్త నిర్ణయం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 1 (పి టి ఐ)

గుండె జబ్బుతో, స్థానిక మెడికల్ సైన్సెస్ సంస్థలో చికిత్స పొందుతున్న శ్రీ సి. బి. గుప్త లోక్‌సభ ఎన్నికలలో పోటీచేయరాదని నిర్ణయించుకున్నారు.

నైనిటాల్ నియోజకవర్గం నుండి ప్రతిపక్ష కాంగ్రెస్ టికెట్‌పై పోటీచేయవలసిన శ్రీ గుప్తా, శ్రీ నిజలింగప్ప సలహాపై యీ నిర్ణయం గైకొన్నారు.

ఆంధ్రప్రదేశ్, పరొక 10 ప్రాంతాలలో ఎన్నికల కార్యక్రమం ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (పి టి ఐ)

ఆంధ్ర ప్రదేశ్, మరొక ఐదురాష్ట్రాలు ఐదు కేంద్ర ప్రాంతాల ఎన్నికల కార్యక్రమాన్ని నేడు ప్రకటించడంతో పశ్చిమ బెంగాల్, త్రిపుర మినహా అన్ని ప్రాంతాలతో పార్లమెంటరీ నియోజక వర్గాలకు నామినేషన్లు ప్రారంభమైనవి

నేటి ప్రకటనలో పేర్కొనిన రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ హర్యానా, జమ్మూ కాశ్మీర్ మైసూర్ ఒరిస్సా. వంటివి కేంద్ర ప్రాంతాలు. చండీగఢ్, దాదా నగర్, హవేలి, ఢిల్లీ, గోవా, దామన్ దయ్యూ పాండిచెరి ఒరిస్సాలో విధానసభకుకూడా ఎన్నికలు జరుగుతాయి

మార్చి 4నుండి 7వ తేదిలోగా పోలింగ్ జరిగే ఈ ప్రాంతాలలోని నియోజక వర్గాలలో నామినేషన్లువేయడానికి ఆఖరు తేదీ ఫిబ్రవరి 8 నామినేషన్ల స్క్రూటిని 9వ తేదీన జరుగుతుంది నామినేషన్ల ఉపసంహరణకు ఆఖరు తేదీ ఫిబ్రవరి 11.

తిపుర పశ్చిమ బెంగాల్ ఎన్నికల కార్యక్రమాన్ని ఫిబ్రవరి మూడవ తేదీన ప్రకటించుతారు

నేడు ప్రకటించిన ప్రాంతాలలో 128లోక్ సభ నియోజక వర్గాలున్నాయి పశ్చిమ బెంగాల్‌లో 40 త్రిపురలో 2 పార్లమెంటరీ నియోజకవర్గాలున్నాయి

ఆంధ్రప్రదేశ్ (41 నియోజక వర్గాలు) పోలింగ్ మార్చి 5 వ తేదీ హర్యానా (9 నియోజకవర్గాలు) మార్చి 6, జమ్మూ కాశ్మీర్ (6 నియోజక వర్గాలు) మార్చి 4. 6. 7 ఒరిస్సా (20 పార్లమెంటు నియోజకవర్గాలు, 140 అసెంబ్లీనియోజకవర్గాలు) మార్చి 5. పంజాబ్ (18 నియోజక వర్గాలు) మార్చి 5 చండీగఢ్(1) మార్చి 5 దాదానగర్ హవేలి (1) మార్చి 5 ఢిల్లీ (7) మార్చి 4. గోవా, దామన్ దయ్యూ (2) మార్చి 4. పాండిచెరి (1) మార్చి 4

ఆలియా జూనియర్ కళాశాల తెలుగు సారస్వత సమితి

హైదరాబాద్, ఫిబ్రవరి 1

ఆలియా జూనియర్ కళాశాల తెలుగు సారస్వత సమితి ప్రారంభోత్సవం ఇటీవల జరిగినది. డాక్టర్ దివాకర్ల వెంకటావధాని ముఖ్యఅతిథులుగా విచ్చేసారు. ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థి అమరేశ్వరశాస్త్రి ప్రార్థన జరిపారు డాక్టర్ వెంకటావధానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సాంబన్ రామకృష్ణయ్య స్వాగతం చెప్పారు

తరువాత విద్యార్థిసంఘ హితవరి శ్రీ వెల్దుర్తి రామకృష్ణారావు ఆచార్య దివాకర్ల వెంకటావధానిని సభికులకు పరిచయం చేసారు విమర్శక సారస్వతసమితి అధ్యక్షుడు యం. అనంతకుమార్ నివేదిక చదివారు. ఆచార్య దివాకర్ల వెంకటావధాని నన్నయ్య కాలమునుండి నేటి వరకు తెలుగు సాహిత్య వివిధ ప్రక్రియలను గురించి సోదాహరణముగా తెలియజేస్తూ "దేశ భాషలందు తెలుగు లెస్స" అను వాక్యములోని భావాన్ని విశదీకరించారు అనంతరం తెలుగు సారస్వత సమితి కార్యదర్శి నురేందర్‌రెడ్డి వందన సమర్పణ చేసారు

ఖమ్మంలో స్కౌట్స్, గైడ్స్ ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం, ఫిబ్రవరి 1

ఖమ్మం జిల్లా బాలభటులు నామ ఖ్య ఆధ్వర్యాన ఖమ్మంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం నడిపారు ఖమ్మం శిక్షావిద్యాశాఖాధికారి శిబిరానికి ప్రారంభోత్సవంచేసారు

పారంరోజుల పాటు నిర్వహించిన శిక్షణ శిబిరం చివరరోజున జరిగిన సమావేశానికి ఖమ్మం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ యల. ఏ. ఖుద్దూస్ అధ్యక్షత వహించి జయప్రదంగా నడిపినందుకు అభినందించారు శిక్షణ లో పాల్గొనిన ముఖ్యశాలను తమ విద్యార్థులకు అందచేయవలసిందిగా ఉపాధ్యాయులను కోరారు

ఖమ్మం జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ భువనసుందరరెడ్డి, రాష్ట్ర స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆర్గనైజరు శ్రీ సిద్ధాంతం గారు సమావేశానికి హాజరైనారు

ఇందిర నాయకత్వంలో సోషలిజంపేరుతో ప్రజాధనం దుర్వినియోగం

జూపూడి యజ్ఞనారాయణ విమర్శ

(ఆంధ్రభూమి విలేకరి)

పొన్నూరు: ఫిబ్రవరి 1

"ఈ వారు ప్రజాస్వామ్యానికి నియంతృత్వానికి దేవత్వానికి రాక్షసత్వతానికి మంచికి చెడుగులకు ధర్మానికి అధర్మానికి యుద్ధం జరుగబోతున్నది సోషలిస్టు సమాజస్థాపన తమధ్యేయమని శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటనలు ఇందులోనం పార్లమెంటులో బలంలేదని, దాన్ని పుంజుకోవడానికి మధ్యంతర ఎన్నికలు తీసుకవస్తున్నానని ప్రకటించారు ఇది కేవలం పచ్చిమోసం దీనిని ప్రజలెవ్వరూ నమ్మరు అని అఖిలభారత జనసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ జూపూడియజ్ఞ నారాయణ ఇటీవల ఇక్కడ జరిగిన బహిరంగ సభలో అన్నారు

ఈ నాడు జరుగనున్న ఎన్నికలకు 100 కోట్ల రూపాయలు ఖర్చవుతున్నవి. ఇంకొక సంవత్సరంలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకు మరొక 100 కోట్లు కావాలి. చమటోడ్చి, కష్టించి పన్నుల రూపేణ అభివృద్ధి పనులకు హెచ్చించవలసిన ప్రజాధనం సోషలిస్టు సమాజస్థాపన గూర్చి మాట్లాడే శ్రీమతి ఇందిరాగాంధి దుర్వ్యయంచేయ నిశ్చయించుకున్నారు. ఇదేనా ఆమె సాధించబోయే సోషలిజం?

ఒక్కొక్క మంత్రికి సాలుకు 86 వేల రూపాయిలు నగదున ఖర్చవుతున్నది. తమ కుర్చీలు కాపాడుకోవడానికి అధికార కాంగ్రెస్ వారు ప్రజల ధనాన్ని ఈ విధంగా ఖర్చుపెడ్తున్నారు. ఇతర దేశాలకు ఇంతవరకు 7,000 కోట్ల రూపాయలు భారతదేశం బాకీవున్నది.

అన్నిబాకీలకూ సంవత్సరానికి 326 కోట్ల రూపాయలు వడ్డీ చెల్లిస్తున్నాం. ఈ విధంగా ఖర్చుపెట్టగల స్తోమత మనదేశానికున్నదా? అని ప్రశ్నించారు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ

ఆస్తులపై పరిమితి విధించినంత మాత్రాన సోషలిజం వస్తుందా? సోషలిజం వర్ధిల్లుతున్న దేశాలలోగూడా ఆస్తిపై పరిమితి లేదు.

ఈనాడు ధరలు నాల్గురెట్లకు పెరిగినై. రేపు మార్చిబడ్జెటులో రైల్వే పోస్టల్‌రేట్లు పెంచాలని ఇందిరాగాంధీ సంకల్పించారు. ఇలా ధరలుపెరిగిన తరువాత ఎన్నికలొస్తే తనకు అపకారం జరుగుతుందనే భయంతో పార్లమెంటును రద్దుచేసి ఈ మధ్యంతర ఎన్నికలు తెచ్చింది. ఇట్టి మోసాన్ని అరికట్టవలసిన బాధ్యతలు అందరిమీదున్నదని అన్నారు శ్రీజూపూడి యజ్ఞనారాయణ.

ఈ సభకు చిలకలూరిపేట జనసంఘ నాయకుడు శ్రీ కందిమల్ల బుచ్చయ్య అధ్యక్షత వహించారు.

జనసంఘ నాయకులు శ్రీ టి రామాచారి, జనసంఘ నాయకులు శ్రీ యర్లపాటి వెంకటావు, పనుపులేటి కోటేశ్వరరావు, స్వతంత్రపార్టీ నాయకుడు ఆచార్యరంగా. అభ్యర్థిని శ్రీమతి భారతీదేవి రంగా మాట్లాడారు.

హైదరాబాద్‌నుండి రామరాజ్య పరిషత్ పోటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (ఎ.ఎన్.ఎన్.)

పండిత రాజారామ్ శాస్త్రి రామరాజ్య పరిషత్ అభ్యర్థిగా హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుండి పోటీచేస్తున్నారు

రామరాజ్యపరిషత్ ఎన్నికల చిహ్నం "ఉదయిస్తున్న సూర్యుడు"

పండిత రాజారామ్‌శాస్త్రి సనాతనధర్మ మహాసభ నాయకులుకూడా

అఖిలభారత రామరాజ్యపరిషత్ అధ్యక్షులు పండిత నందలాల్ శర్మ ఈ నియామకం చేసారు.



డా॥ చౌహాన్‌గార్ని సంప్రదించండి

48 సంవత్సరాలుగ సెక్సు (నపుంసకత్వం) చికిత్సలో అనుభవం గల డా॥ చౌహాన్, యావత్ ప్రపంచ సెక్సు స్పెషలిస్టు గార్ని సంప్రదించి మీవైవాహికజీవితంలో నూతనశక్తి పొందండి ఒక వేళ చిన్నతనంలో చెడువనుల వల్లనైనా పెద్దవయస్సులో బలహీనత యింకేవిధంగానైనా బలహీనతమైన గుప్తరోగాలను దాచకోకండా డా॥ చౌహాన్‌గార్ని సంప్రదించి మీ వైవాహిక జీవితాన్ని సుఖమయం చేసుకోండి గమనిక: ప్రతియొక్క బలహీనత లేదా మూత్రమయొక్క నరాల బలహీనత, నరముల సిస్తెజ మొదలైన సెక్సుకు సంబంధించిన అన్ని రోగాలు పూర్తిగ పోగొట్టగలరు

సంప్రదించు సమయము: ఉదయము 9 గం॥నుండి సాయంత్రం 9గం॥వరకు

కుల్దీప్ మెడికల్ హాల్ (స్థాపితము 1947)

ముకరంజాహోరోడ్ మాజంజాహి మార్కెట్‌వద్ద ఫోన్ 52287

(ప్రొపైయర్ టైర్స్ లిమిటెడ్ (ఎదురుగ)

త్వరలో ప్రారంభం

ఎంతోకాలం నుండి ఎదురుచూస్తున్న షో రూమ్

ప్రఖ్యాతిగాంచిన

చీరెలు

Fashions

CLOTH MERCHANTS • TAILORS • DRY-CLEANERS

బషీర్‌బాగ్, లేడీ హైదరీక్లబ్ ఎదుట; హైదరాబాద్

(A.A.)

భారత ప్రభుత్వం

ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ మరియు ఇంటర్నల్ మంత్రిత్వశాఖ

(ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ విభాగం)

సెంట్రల్ ఫుట్‌వియర్ ట్రైనింగ్ సెంటర్

అవాగర్‌హౌస్, 121 ఎం. జి. రోడ్డు, ఆగ్రా.

సెంట్రల్ ఫుట్‌వియర్ ట్రైనింగ్ సెంటర్, ఆగ్రాలో 1-4-1971 తేదీ నుండి ప్రారంభమగు ఈ దిగువ కోర్సులలో అడ్మిషనుకు నిర్దేశింపబడిన ఫారంలో దరఖాస్తులు కోరబడు చున్నవి

అడ్వాన్స్డ్ కోర్సు	శిక్షణ పొందు వారి సంఖ్య	శిక్షణ వ్యవధి	నెలసరి స్టైపెండు
డిజైనింగ్, పాటర్న్ కటింగ్ మరియు అప్పర్ కటింగ్ స్పెష్యాలిటీస్ మరియు సీలింగ్ ఆఫ్ అప్పర్ కటింగ్. బాటమ్ కటింగ్ స్పెష్యాలిటీస్, లాస్టింగ్ అండ్ వెల్టింగ్ మేకింగ్ అండ్ ఫినిషింగ్ అండ్ ప్రొడక్ట్ ఓరియంటెడ్ కోర్సు.	10	18 నెలలు	నెలకు రూ, 75/- మరియు సానికులుకాని అర్హులకు ఉచితవసతి
అప్రేంటిస్ కోర్సు			
1. వెల్ట్ స్టిచింగ్‌కు వౌండింగ్.	6	6 నెలలు	నెలకు రూ 50/- మరియు పైవిధముగా వసతి
2 షాంక్ అటాచింగ్ నుండి హీల్ అటాచింగ్	6	6 నెలలు	దీనికి
3 ఫినిషింగ్ అండ్ మ్యాచింగ్ (ఎడ్జ్ ట్రైనింగ్ నుండి బాక్సింగ్)	6	6నెలలు	"
4. పాండర్స్	6	6నెలలు	"
(1) నేయిల్ అండ్ స్క్రిప్ (8 నెలలు)			
(2) నర్స్ అన్ లేక్ [illegible] (9 నెలలు)			
5 సీలింగ్ అండ్ స్పెష్యాలిటీస్ (అప్పర్ క్లోటింగ్)	6	6 నెలలు	నెలకు రూ 50/- మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత మీ వ్యయదును వారికి వసతి కల్పించబడదు

అర్హతలు:- (1) మెట్రిక్యులేట్లు లేక దానికి సమానమైన

అడ్వాన్స్డ్ కోర్సు:- వరీక్షలో ఉత్తీర్ణులైనవారు (2) ఫుట్‌వియర్ ట్రేడులో రెండు సంవత్సరాల అనుభవము లేక టెక్నికల్ ఇన్స్టిట్యూషన్లలో ట్రైనింగు ఫుట్ ఎయిర్ స్కూల్ స్కూల్ యూనిట్ నిర్వహించిన అభ్యర్థులకు ప్రాధాన్యమివ్వబడును ఫుట్‌వియర్ ట్రేడువారు తగిన అభ్యర్థులను పంపని పక్షంలో ఇతరత్రా సేరుగావచ్చిన దరఖాస్తుదారులకు, మరో విధంగా అర్హులైన వారికి మరియు హైస్కూల్ విద్యార్థులు గలవారికి ప్రాధాన్యమివ్వబడును

అపరేటర్ల కోర్సు:- (1) హిందీ లేక ఇంగ్లీషులో వనిచేయు అనుభవము

(2) షూలను తయారుచేసే పరిశ్రమలో 2 సంవత్సరముల క్రియానుభవము

(3) మహిళా అభ్యర్థినులకు మాత్రము కుట్టుపనిని కడుపులో కియానుభవము

(4) ఫుట్ వియర్ స్కూల్ స్కూల్ యూనిట్లలో పనిచేయుచు వారి యజమానులచే సిఫార్సు చేయబడిన అభ్యర్థుల దరఖాస్తులు మాత్రమే పరిశీలించబడును ఈ నిబంధన మహిళా అభ్యర్థినులకు వర్తించదు

వయస్సు:— 18 నుండి 35 సం॥ మధ్య వయస్కులై యుండవలెను. రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వోద్యోగులై వారి దరఖాస్తులు ఆయాశాఖల ద్వారా పంపబడిన పక్షంలో వయోపరిమితి మినహాయించబడును.

దరావతు:— నియమితులైన అభ్యర్థులందరు దరావతుగా రూ 60/- ట్రైనింగ్‌లో చేరకముందు చెల్లించవలెను ట్రైనింగులో గెలుపొందిన తర్వాత ఇట దరావతు తిరిగి చెల్లించబడును

బాండు:— నియమితులైన అభ్యర్థులు అడ్వాన్స్డ్ కోర్సుకు రూ. 1500/- మరియు అపరేటర్ కోర్సుకు రూ 500/- మరకు బాండు వాయిపలిగ యుండును

దరఖాస్తుపారములను లిఖిత పూర్వకముగా అభ్యర్థించి మా కార్యాలయము నుండిగానీ లేక రాష్ట్రాలలోని డైరెక్టర్ స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఇన్స్టిట్యూట్స్ నుండిగానీ 20-2-71 తేదీలోగా పొందవచ్చును పూర్తి చేసిన దరఖాస్తు ఫారములను ఆయా రాష్ట్రాల డైరెక్టర్ స్మాల్ ఇండస్ట్రియస్ సర్వీస్ ఇన్స్టిట్యూట్స్‌లకు 28-2-71 తేదీలోగా అందజేయవలెను

ఇండస్ట్రియల్ యూనిట్లలో పనిచేయు అభ్యర్థులకు మా వద్ద ట్రైనింగ్ ముగించిన తర్వాత తిరిగి ఆయా యూనిట్లలోనే ఉద్యోగవసతి కల్పించబడుటకు అవకాశము గలదని, యూనిట్ యజమానులనుండి సర్టిఫికేటును పొంది, దరఖాస్తుతో జతపరుచవలెను.

davp-563(109)/70

త్వరలో సహకార చేనేత మిల్లు పునఃప్రారంభం కాకుంటే ఉద్యమం

ప్రథమ వార్షికమహాసభలో తీర్మానాల ఆమోదం

హైదరాబాద్, ఫిబ్రవరి 1

నగరంలోని కార్వాన్‌లోగల ఆర్య సమాజ్ మందిర్ ఆవరణలో హైదరాబాదు చేనేత కార్మిక సంఘ ప్రథమ వార్షిక మహాసభ ఇటీవల సంఘం అధ్యక్షులు శ్రీ డి. వెంకటేశం అధ్యక్షతన జరిగినది. సభా స్థలం వరకు సంఘ అధ్యక్షులుగ శ్రీ డి వెంకటేశం మరి శ్రీ వి. బి. రాజులను ఊరేగింపుగా తీసుకొనివెళ్లారు. ఈ మహాసభలో కొన్ని వేల మంది చేనేత మరియితర రంగాలలోని కార్మికులు పాల్గొన్నారు. తెలంగాణా యునైటెడ్ ప్రంట్ చైర్మన్ శ్రీ వి. బి. రాజు సభను ప్రారంభించారు. డాక్టర్ మేల్కోటే, బి. మహేంద్ర శాస్త్రి, బల్వేరి మానిక్‌రావు, ముంతాజ్ అబ్బాసీ. టి. లక్ష్మణ్, చెన్నబ్బాసోభా ప్రముఖ చేనేత నాయకులు సభలో ప్రసంగించారు.

శ్రీ వి బి. రాజుగారు మాట్లాడుతూ, చేనేతరంగంలో పనిచేసేకార్మికులకు కనీస వేతనాలు నేటికి కూడా నియమించక పోవడం విచారకరమనీ, వ్యవసాయం తర్వాత లక్షలాది చేద ప్రజలకు పని కల్పించగలిగే యీ రంగంపై ప్రభుత్వం సవతి తల్లిప్రేమ చూపడం శోచనీయమనీ పవర్ లూంలు వ్యక్తిగతంగానే చేనేతవారికి కేటాయించాలనీ, యీ మధ్య పెరిగిన నూలు ధరలు వెంటనే తగ్గించకుంటే నిరుద్యోగ సమస్య ప్రబలం కాక తప్పదనీ శ్రీ వి.బి. రాజు పెల్లడించారు.

తరం తరములనుండి ముతక రకాలు ఉత్పత్తిచేయుటకు అలవాటు పడిన తెలంగాణా చేనేత పారిశ్రామికులు అనేకమంది ఆంధ్ర రాష్ట్రము ఏర్పడిన తరువాత ఆంధ్రప్రాంతము పోటీని తట్టుకొనలేనందున ఇతర రాష్ట్రాలకు వలస వెళ్ళినారనీ, మిగిలియున్న వారు ఆర్థికముగా, సాంఘికముగా చాలా వెనుకబడిపోవుచున్నారనీ, శ్రీయుతులు కానుంగో, అశోక్ మెహతా విడివిడిగా అందజేసిన నివేదికలు దృష్టియందుంచుకొని చేనేత పారిశ్రామికుని రక్షణకై కేంద్ర ప్రభుత్వము నాల్గవ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్ర రాష్ట్రములో 12,400 లు పవర్ లూములు నెలకొల్పుటకు అనుమతించిన దానిని రాష్ట్రప్రభుత్వం, ఆంధ్రుల పత్తిడికిలోంగి వివిధ సాకులతో అమలుచేయక ఆలస్యపెట్టినదనీ.

తెలంగాణా ప్రాంత అభివృద్ధికై ప్రధానమంత్రి ప్రతిపాదించిన అష్టసూత్ర కార్యక్రమములో తెలంగాణా చేనేత పారిశ్రామికుల సమస్యనుచేర్చి మహారాష్ట్ర పద్ధతి ననుసరించి పవర్‌లూమ్ యూనిట్లు తెలంగాణా ప్రాంతములో నెలకొల్పుటకు తక్షణ చర్యలు గైకొనవలయునని.

ఫ్యాక్టరీ యాక్టుప్రకారం చేనేత పారిశ్రామికులకు సవేతన సెలవులు ప్రసవకాల సెలవులు, కనీస బోనస్‌ల ఏర్పాటు జరగాలని ఆంధ్ర ప్రాంతములో ప్రతి సంవత్సరము ఒక సహకారమిల్లు నిర్మాణమగుచున్న తరుణములో తెలంగాణా ప్రాంతములోని మిల్లు మూతపడుట ప్రభుత్వ పక్షపాత వైఖరిని సూచిస్తున్నదనీ. అందుకు నిరసన తెలుపుతూ రానున్న ఆర్థిక సంవత్సరములో ప్రభుత్వం చేత మిల్లు నడిపించనిచో యీలక్ష్యము సాధించుటకు అవసరమైతే ఉద్యమము ప్రారంభించ వలయనని సభలో తీర్మానములను ఏకగ్రీవంగా ఆమోదించారు.

"ఖమ్మంలో విద్యా సమూనా"పై సింపోజియం

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం, ఫిబ్రవరి 1

ఖమ్మం ఆంధ్రజిల్లాకొన్నత పాఠశాలలో "విద్యా సమూనా" అను అంశం మీద సింపోజియం జరిగింది. సమావేశానికి జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ భువనసుందరరెడ్డి అధ్యక్షత వహించారు.

ఖమ్మంజిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి షాజహాన్ బేగం మాట్లాడుతూ సమావేశం ప్రాముఖ్యతను విశదీకరించారు

ఖమ్మంలోని అనేక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితర ఉపాధ్యాయులు యీ చర్చలకు హాజరైతూ ఈ సలహాలను అందజేసారు.

పెంబర్తిలో కామన్ ఫెసిలిటీస్ సెంటర్ ప్రారంభం

పెంబర్తి, ఫిబ్రవరి 1

శిల్పకళలోనూ మరియు కళాత్మకమైన అలంకరణ సామగ్రిని తయారు చేయుటలోనూ నిపుణులైన కళాకారుల కార్మికులకు పైదరాబాద్‌లోని ప్రభుత్వ హండీక్రాఫ్ట్స్ ఎంపోరియం సభ్యురాలు శ్రీమతి సందితసేన శంకుస్థాపన చేశారు. ఈ గ్రామంలో ఉండే సుమారు 50 మంది కళాకారుల ఉపయోగార్థం ప్రభుత్వవాణిజ్య పరిశ్రమల శాఖవారు ఈ కర్మాగారాన్ని నిర్మింప జేస్తున్నారు. హైదరాబాద్ లోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్‌కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్. పి. సేన్ ఈ సందర్భంలో ఏర్పాటు చేసిన కళా ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు. జనగామ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీరాంరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. విశ్వకర్మ ప్రాస్ కాపర్ సిల్వర్ బి. సి. యస్. లిమిటెడ్ అధ్యక్షుడు శ్రీ ఆచార్యను సన్మానం చేసారు. ఇచటి కళాకారుల ప్రతిభను ప్రస్తుతం ఇచటి చేతివనులకు విదేశంలో ఉన్న గిరాకీనిగూర్చి శ్రీ ఆగయ్యగారి, శ్రీ గోకా రామలింగం, శ్రీ చెన్నారెడ్డి ప్రసంగించారు. శ్రీ ఎ. పండరినాథ్ సభకు వందనసమర్పణ చేశారు.

వ్యాపారసరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ కె జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ

1-2-71

కిల్లి కొన్నులు	105-00	118-00
పట్టీలు	80-00	85-00
పీచులు	72-00	76-00
వనుపు	190-00	225-00
కందులు	110-00	112-00
ఎర్రకందులుచిన్నవి	95-00	100-00
పెసలు	115-00	120-00
మినుములు	140-00	145-00
శనగలు	100-00	104-00
ఉలవలు	52-00	53-00
బెల్లము	74-00	85-00
సజలు	60-00	65-00
తెదలు	55-00	56-00
మక్క కొన్నులు	58-00	60-00
మిర్చి	180-00	400-00
వింతపత్తు	160-00	290-00
ఎల్లిగడ్డ	205-00	230-00
ఉల్లిగడ్డ	16-00	21-00
గోధుమలు	110-00	120-00
ఎర్ర గోధుమలు	—	
తుమములు	135-00	153-00
నువ్వులు	250-00	285-00
ఇలాతి పలుకుల		—
పెద్దవి	220-00	225-00
అముదాలు	176-00	177-00
పెద కంది పప్పు	145-00	150-00
చిన్న కంది పప్పు	130-000	185-00
మినప పప్పు	195-

ప్రఖ్యాతమైన చాలెంజి నాటకప్రదర్శనము
3-2-71 రాత్రి 9-30 గంటలకు "గాంధీభవన్"లో
జైహింద్ నాట్యమండలి విజయవాడ (రజి). వారి
"సత్య హరిశ్చంద్ర" పౌరాణికము
నటీనటులు: షణ్ముఖ ఆంజనేయరాజు, ఆరంట బండారు రామారావు
వెంచురామారావు, బండారు సుశీల మొ॥
టికెట్లు అమ్ముబోటు: ఆనందభవన్ (నికింద్రాబాదు), స్వాగత్ హోటల్,
ఉమాహోటల్ కోటి తాజ్‌మహల్ (హైదరాబాదు), దానయ్య పాన్‌షాపు
(న్యూ మైనూర్‌కేఫ్ ముందు), స్వరాజ్‌హోటల్ వెంకటేశ్‌పాన్‌షాపు (జి. పి. ఓ.
ముందు; విక్కుడ్‌వల్లి).
రేట్లు: రూ 10, 5, 3, 2 సీటీట్లు ముందుగా రిజర్వు చేసుకోండి.
నాటకమురోజు ఉదయం 9 గంట నుండి హాలువద్ద టికెట్లు అమ్మబడును
(Khan & Sons)

శస్త్రచికిత్స లేకుండా విశ్రాంతి పొందగలరు

బలహీనత మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తీసుకొనుట వలన జబ్బు వయముగాక విసుగు చెందిన యెడల వెంటనే 20 సంవత్సరాల అనుభవంతో ప్రఖ్యాతి గాంచిన డా॥ రాయ్ గవర్నమెంట్ రిజిష్టర్డ్ సెక్స్ స్పెషలిస్టును సంప్రదించి తమ జీవితమును సుఖవంతం చేసుకొనుడు

వరములయొక్క బలహీనతను మందు వల్లనేకాక విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడా బాగు చేయబడును. దీనివలన అతి త్వరలో విశ్రాంతి పొందగలరు సంప్రదించు సమయం ఉదయం గం. 8-00 నుండి 1-00 సాయంత్రం గం. 4-00 నుండి 9-30.

రాయ్ మెడికల్ హాల్
(15 అంతస్తు, సిండ్‌మెరీస్‌రోడ్, మనోహర్‌టాకీస్ సమీపమున)
సికింద్రాబాద్
Phone: 72184

ఆంధ్రభూమి
36, సరోజినీదేవి రోడ్ సికింద్రాబాద్

పాఠకులకు విజ్ఞప్తి

క్రిందటి నెల చివరివారం నుండి పాఠకులకు విజ్ఞప్తి పూర్వకముగా తెలియచేసినట్లు, ఆంధ్రభూమి విడివత్రిక ధర 13 పైసలయింది.

ధర ఒకే ఒక పైసా పెంచాము. అనివార్య పరిస్థితి వచ్చినంతవరకూ నిరీక్షించిన తరువాతనే, ఒకపైసా అదనముగా పెంచిన నిర్ణయం అమలుజరిగింది.

అత్యంతసూక్ష్మ ఉత్పత్తివర్గములు ఎదుర్కొనుచున్నవి. న్యూస్ ప్రింట్ ఖరీదు, సిబ్బంది వేతనాలు, రవాణావ్యయం, అన్నీ కలిసి దుర్భరంగా పరిణమించాయి. ఉత్పత్తి అధిక వ్యయ భారాన్ని పత్రికలవర్గం ఎదుర్కొంటున్నదని పాఠకులకు తెలుసును గనుక సహృదయంతో సహకరించవలసిందని మనవి.

ఈ మాసం 1 వ తేదీ నుండి "ఆంధ్రభూమి" చందా రేట్లను క్రింద వివరిస్తున్నాము.

విడి ప్రతి
దిన పత్రిక — 13 పైసలు
ఆదివారం పత్రిక — 18 పైసలు

చందా వివరాలు

	ఏజంట్ల ద్వారా రు.	పోస్టు ద్వారా రు.	విమానం ద్వారా రు.
నెలకు	4-10	4-75	5-35
3 నెలలకు	12-25	14-00	16-00
6 నెలలకు	24-00	27-50	31-50
సంవత్సరానికి	47-00	54-00	62-00

జనరల్ మేనేజర్
ఆంధ్రభూమి

చీరాలలో 5వేల మంది చేనేత కార్మికుల ఆకలియాత్ర

చీరాల ఫిబ్రవరి 1

చేనేతవారు బాడే నూళ్ళధరలు గత అక్టోబరు నుండి విపరీతంగా పెరుగుటవల్ల చేనేతపారిశ్రామికులలోనిరుద్యోగంయేర్పడింది మాస్టరు వీవర్సు సహకార సంఘాలు మగ్గాలకు పనికల్పించలేని స్థితి యేర్పడింది దీనికితోడు ఆహార దాన్యాల ధరలు కూడా నిత్యమూ పెరిగిపోతున్నవి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని అక్టోబరు ధరలకు నూళ్ళ ధరలు తగ్గించకపోతే లక్షలాది చేనేత పారిశ్రామికులలో అశాంతియేర్పడుతుందని యిచ్చటజరిగిన చేనేతపారిశ్రామికుల ఆకలియాత్ర సందర్భములో చేనేత కాంగ్రెస్ నాయకులు శ్రీ ప్రగడ కోటయ్య ఎం ఎల్ ఎ తహసీల్‌దారుకు విజ్ఞప్తి పత్రం సమర్పిస్తూ చెప్పారు

చీరాల తాలూకా చేనేత కాంగ్రెస్ పేరాల మాస్టరు వీవర్సు అసోసియేషన్ సహకార సంఘాల యాజమాన్యాన ఈ ఆకలియాత్ర ప్రదర్శన జరిగింది యీపురుషాలేనుండవందిళ్ళపల్లివరకుగల దాదాపు 15 వేల మగ్గాల తాలూకు 5 వేల మంది చేనేతపారిశ్రామికులు పాల్గొన్నారు 70 60 సం॥ముల వయోవృద్ధులు సైతం పాల్గొన్న ఈ ఊరేగింపు మైలుపొడవు సాగింది చేనేత నాయకులు శ్రీ ప్రగడ కోటయ్య శ్రీ బండ్ల వెంకటేశ్వరరావు రజక నాయకులు, శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులు శ్రీ స్వర్ణరామకృష్ణయ్య యాదవ సంఘ నాయకులు శ్రీ యిందేటి రామమూర్తి పేరాల మాస్టరు వీవర్సు అసోసియేషను అధ్యక్షులు శ్రీ అన్నదాత వెంకటేశ్వర్లు కార్యదర్శి శ్రీ కార్యంపూడి వెంకటేశ్వర్లు చీరాల నంస్థకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వచ్చివులును సబ్రహ్మణ్యం వేదపాఠశాలకాంగ్రెస్ నాయకులు చుండూరిరామకృష్ణారావు ఎలిశెట్టి కృష్ణస్వామి, బండ్ల జానయ్యశెట్టి వర్తకప్రముఖులు చుండూరి రామస్వామి మొదలగు ఈ ప్రాంతప్రముఖ చేనేత హరిజన కార్మికులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. రిపబ్లిక్ దినోత్సవవేడుకలు ఒకవైపక్క జరుగుతూ ఉండగా పట్టణంలో చేనేతవారి ఆకలి ఆక్రందనలు మరొకప్రక్కన మిన్నుముట్టిపోయినవి

జట్టుజట్లుగా యీపురులేం కాంద్రపేట వేటపాలెం, వందిళ్ళపల్లి గ్రామాలనుండి పారిశ్రామికుల ఊరేగింపులువచ్చి పేరాల మాస్టరు వీవర్సు అసోసియేషనుఆఫీసు భవనంవద్దకుచేరి అచ్చటినుండి 3గంటలకు బయలుదేరి 6గంటలకు ఒకే ఊరేగింపుగా తాలూకాఆఫీసువద్దకుచేరారు తహసీల్‌దారుకుచేనేతసమస్యలకుసంబంధించినవివిధ సమస్యలతోకూడినవిజ్ఞప్తిపత్రాన్ని శ్రీప్రగడ కోటయ్య సమర్పిస్తూ వెంటనే నూలుధరలు తగ్గించుటకు ప్రభుత్వం పూనుకొనకపోతే చేనేతవారికి శాంతియత సత్యాగ్రహాలు ప్రారంభించదంతవ్య గత్యంతరం లేదని దానివల్ల అనేక విధాలుగా అశాంతికి తోవతీసే పరిస్థితి యేర్పడగలదని కూడా చెప్పారు

శ్రీవేమవరపు వెంకటేశ్వర్లు మరికొన్ని సంగతులు వివరిస్తూ ధాన్యం ధరలు పెంచకుండగనే బియ్యం ధరలు విపరీతంగా పెరిగి పోతున్నవి. ఈ రోజాను ఆరికిట్టి రోజూ బియ్యం కొనుక్కునే పేదవాళ్లలో ఆందోళన కలిగించే పరిస్థితి లేకుండా చెయవలసిందని తహసీల్‌దారుకు విజ్ఞప్తి చేశారు.

తహసీల్‌దారు శ్రీ జి టి నరసింహ్మా చార్యులు చెప్పిన సంగతులన్నిటిని సావధానంగావిని నూలు బియ్యం ధరల అదుపు విషయంలో ప్రభుత్వానికి తన సూచనలతో నివేదించగలనని హామీ నిచ్చారు. అంతటితో ప్రదర్శన వాయిదాగా ముగిసింది.

OSMANIA MATRIC
Guess papers Feb., '71 Exam.
Guess papers comprising questions most likely to be asked this time may be had of us for Rs. 2/- only. Also available all the prescribed text books, guides, notes, question papers, etc., for the Osmania and Andhra Matriculation courses.
PEOPLE'S BOOK STALL,
People's Tutorial College,
Gunfoundry Road, Hyderabad.

దోమకొండ సమితి ఉపాధ్యాయ సంఘం

దోమకొండ, ఫిబ్రవరి 1

రాష్ట్రోపాధ్యాయ సంఘం, దోమకొండ సమితి శాఖ కార్యవర్గమునకు దిగువ పేర్కొన్న వారు ఎన్నికైనారు.

అధ్యక్షులు శ్రీ పి. కృపాదానము, ఉపాధ్యక్షులు శ్రీ ఏ లక్ష్మణాచారి కార్యదర్శి శ్రీ భూమారెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీ లింబాద్రి, ఆర్థిక కార్యదర్శి శ్రీ గోవయ్య.

Osmania Matric June/July 71

Boys intending to appear at the above examination under the old regulations (which is equivalent to H.S.C. or XI class) should have passed 8th class and should be atleast 17 years of age at the time of taking the examination. Girls need complete 15 years only. There is no restriction as to educational qualification in respect of girls.

Passed candidates are eligible for admission into P.U.C. or Intermediate 2nd year. S.S.C. failed candidates may make good their loss by appearing at this examination.

Medis provided: English, Telugu, Urdu and Hindi.

Sessions: Boys. 9 A.M. to 1 P.M.
Girls: 1 to 5 P.M. Employees: 6 to 9 P.M.

Postal Tuition and Affiliation our speciality.
ANDHRA MATRIC, SEPT., '71.

Candidates intending to appear at the above examination should have studied upto 7th class or so and should be atleast 14 years of age. The last date for payment of exemption fees (with late fees) is fast approaching. Fresh classes in English and Telugu media are scheduled to commence from 8th Feb., '71.

PEOPLE'S TUTORIAL COLLEGE
Gunfoundry Road, Hyderabad.
Phone No. (34936)

8,9 తేదీలలోఆర్.టి.సి. డిపోలవద్ద ధర్నాకు నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 1

ఆర్.టి.సి సిబ్బందికి ప్రతి ఏటా 10 శాతం సహాయ రూపంలో లోనన్ ఇవ్వాలనీ పెరుగుతున్న ట్రాఫిక్‌వ్యయాన్ని బస్సుల సంఖ్య పెంచాలనీ. టిక్కట్టు లేకుండా ప్రయాణంచేసే వారిని శిక్షించేందుకై నందార న్యాయస్థానాలు ఏర్పాటు చేయాలనీ, సమాదాలకు సంబంధించిన విషయాలలో డ్రైవర్లకు రక్షణ కల్పించాలనీ కోరుతూ ఆర్.టి.సి. మజూరీ యూనియన్ సభ్యులు ఈనెల 6 9 తేదీలలో రాష్ట్రమంతటా డిపోలవద్ద ధర్నా జరపాలని నిన్న జరిగిన కార్యవర్గ సమావేశంలో నిర్ణయించారు.

కొంపల్లిలో జాతీయ విద్యార్థి సైనిక శిక్షణ శిబిరం

హైదరాబాద్, ఫిబ్రవరి 1

జంటనగరాలలోని వివిధ కళాశాలలు మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలోని కళాశాలలకూచెందిన జాతీయ విద్యార్థి సైనికదళాలతో సీనియర్ విభాగాల నుంచి ఎన్నికచేసిన అభ్యర్థుల సంయుక్త వార్షిక శిక్షణశిబిరం ఫిబ్రవరి 8వతేదీ నుంచి ఫిబ్రవరి 12వ తేదీవరకు కొంపల్లిలో నిర్వహిస్తారు జాతీయ విద్యార్థి సైనిక దళాలకు చెందిన 15గురు అధికారులు. 700 మంది అభ్యర్థులు ఈ శిబిరంలో పాల్గొంటారు, లెఫ్టినెంట్ కర్నల్ జి. ఎస్ అయ్యంగార్ అధ్యాయిక్షత క్రింద ఈ శిబిరం నిర్వహిస్తారు.

ఆకాశవాణి

బుధవారం
3-2-1971

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలో సై)
62-50 మీ (4800 కిలో సై)
ఉ॥ 6.25 నుండి 7-45 వరకు
42.02 మీ (7140 కిలోసై
ఉ॥ 8-00 నుండి 9-30 వరకు
ఉ॥ 9-45 నుండి సా॥ 5-15 వరకు
41-02 మీ (కిలో సై)
62.50 మీ (4800 కిలో సై)
సా॥ 5-55 నుండి రా॥ 10-35 వరకు

ఉ॥ 6-00 వందేమాతరం 6-10 భక్తిరంజని సంప్రదాయ కీర్తనలు 6-40 సూక్తిముక్తాకా 7-00 తెలుగులో వార్తలు 7-15 చిత్రసీమ 7-30 ఎస్ రాజం. వయొలిన్ 8-00 హిందీలో వార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 వందన వి. దేశపాండే 9-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మ॥11 45 ఉన్నతపాఠశాలలకు12-05 చిత్రసీమ 12-20 హిందీపాఠం 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజము శ్రీల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 5.30 విజయవాడ వలె 5-55 ప్రసార విశేషాలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్ కడపలకు మాత్రమే) 6-25 వ్యవసాయ దారులకు వార్తా ప్రసారం 6-30 గ్రామసీమల 7-00 తెలుగులో వార్తలు 7-15 అభిప్రాయ వేదిక 7-30 చిత్రసీమ 7-45 కర్ణాటకసంగీతం 8-15 జానపద గేయాలు 8-30 వందన వి. దేశపాండె 8-45 హిందీలో వార్తలు (కడప విశాఖపట్టణాలు మాత్రమే 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 చిత్రసీమ 9-30 జాతీయ కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే) 9-45 నడుస్తున్న చరిత్ర 10-00 ఎన్. రాజం: వయొలిన్ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన, ప్రసార సమాప్తి

కడప

333 3 మీ. 900 కిలో సై)
సా॥ 5-55 నుండి రా॥ 10-35 వరకు
శనివారములు మాత్రము
సా॥5-55 నుండి రా॥ 11-05 వరకు

విశాఖపట్నం

322.6మీ (930 కిలోసై)
సా॥ 5-55 నుండి రా॥ 10-35 వరకు

హైదరాబాద్-బి

217 4 మీ (1380 కిలో సై)
ఉ॥ 6-00 వందేమాతరం 6-10భక్తి సంగీతం 6-35 హిందీలో వార్తలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 జి ఎ దోర్‌కర్, వేణువు 7-15 విద్యార్థులకు 7-45 చిత్రసీమ 8-15 హిందూస్థానీ సంగీతం 8-30 లలిత సంగీతం 8-45 చిత్రవళి సే 9-00 వసార సమాప్తి.

మ॥ 2-00 చిత్రవళి సె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సగం సంగీత్ 2-30 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ, 2-50 సగం సంగీత్ 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 కడంబ కార్యక్రమము 6-00 కర్ణాటక సంగీతం 6-15 ఉర్దూలో కార్యక్రమము 6-45 చిత్రసీమ 7.30 చిత్రవళి సే 7-15 కన్నడములో కార్యక్రమము 8-45 హిందీలో వార్తలు 9-00 చిత్రవళి సే 9-15 ఉర్దూలో వార్తలు9-30 ఉర్దూలో కార్యక్రమము 10-30 జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ

357. 1 మీ (840 కిలో సై)
ఉ॥ 6-00 వందేమాతరం, సుప్రభాతం ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని: 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 పాలంపనులు 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ 7-40 విరామ సంగీతం 7-45 హిందీ పాఠము 8-00 హిందీలో వార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 హైదరాబాద్ వలె 9-00 ప్రసార సమాప్తి

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 చిత్రతరంగిణి 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం శ్రీల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 వసిడిపంటలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన 2-01 శృంగారం శేషాదార్యులు: వీణ 2-30 వసార సమాప్తి

సా॥ 6-30 ధర్మపురి రామమూర్తి 6-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 లలిత సంగీతం: ఎ. సునందరాజు 6-25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం 6-30 జానపద గేయాలు 6-45 తెలుగు వాణి 7-00 తెలుగులో వార్తలు 7-15 పంటసీమలు 7-45 హైదరాబాద్ వలె 8-15 యువభారతి 8-45 హిందీలో వార్తలు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 అభ్యుదయ సోపానాలు (శ్రమదానం ప్రసంగం జాతీయ కార్యక్రమము 9-30 (ఢిల్లీ నుండిరిలే) 9-45 లలిత సంగీతం: 10-00 ధర్మపురి రామమూర్తి 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన ప్రసార సమాప్తి

పాక్ రూపాయ విలువ తగ్గించాలని ప్రెసిడెంట్ యాహ్యాఖాన్‌పై ఒత్తిడి

రావల్పిండి, ఫిబ్రవరి 1 (ఎ పి)

ప్రజాప్రభుత్వానికి అధికారం అప్పగించడానికి పూర్వమే పాక్ రూపాయ మారకం విలువను తగ్గించవలసినదిగా పాకిస్తాన్ సైనిక ప్రభుత్వం ఒత్తిడికి గురి అవుతున్నది

కొత్తగాఏర్పడే ప్రజాప్రభుత్వంపాలనా దశలోనే రూపాయ విలువ తగ్గింపునకు చర్యలు గైకొనవలసిన అగత్యంలేకుండా సైనిక ప్రభుత్వమే ఆ పని చయ్యాలని పాక్ నేషనల్ అసెంబ్లీఎన్నికలలో మెజారిటీ స్థానాలు గెలుచుకున్న అవామీలీగ్ నాయకుడు షేక్ ముజీబుర్ రహమాన్ ప్రెసిడెంట్ యాహ్యాఖాన్‌ను కోరినట్టు పాకిస్తాన్ ఆర్థికవర్గాలలో వార్తప్రచారంలో ఉన్నది.

1969 మార్చిలో తన నాయకత్వాన సైనికపాలన ప్రారంభమైన దశలో, దేశ ఆర్థికరంగం దిగజారుడుధోరణిలోఉందనదనీ అదే పరిస్థితి షేక్ ముజీబుర్ రహమాన్‌కు కూడా వారసత్వంగా సంక్రమిస్తుందని ప్రెసిడెంట్ యాహ్యాఖాన్‌వ్యాఖ్యానించారు

రూపాయ విలువ తగ్గింపునకై ఇతర వర్గాలనుండి కూడా ఒత్తిడివస్తున్నది. అంతర్జాతీయ ద్రవ్యనిధి ఐదుశాతం డాలర్ కుపైగా రుణంకోసమై పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నది

పాకిస్తాన్‌లో ద్రవ్యోల్బణం పలితంగా విదేశీమారకద్రవ్యం పరిస్థితిలో చిక్కులు ఏర్పడ్డాయి

గత డిసెంబర్ మొదటివారంలో జనరల్ ఎన్నికల అనంతరం, పెక్కు ప్రాంతాలలో జరిగిన సమ్మెలకుతోడు ధరలుకూడా పెరిగిపోయినవి అందువల్ల ప్రభుత్వం పన్నులు పెంచినది

పాకిస్తాన్ ఎగుమతులలో ప్రధానమైన జనుము ఎగుమతులు తూర్పు పాకిస్తాన్‌లో వరదల పలితంగా ఈసంవత్సరం దాదాపు నాలుగోవంతు తగ్గిపోవచ్చునని భావిస్తున్నారు.

జనాభాలెక్కల వివరాలు తెలుగులో అడిగి తెలుసుకోవాలని విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 1

తెలుగువారి జనాభా లెక్కల సేకరణ గురించి ఏర్పాటయిన కార్య నిర్వాహక సంఘం ఇటీవల ఆంధ్ర సారస్వత పరిషత్తు భవనములో సమావేశమైనది. ఉస్మానియా యూనివర్సిటి సిండికేటు మీటింగులో పాల్గొనవలసిన కారణంగా శ్రీ దేవుపల్లి రామానుజరావు గారు ఈసమావేశానికి అధ్యక్షత వహించలేక పోవుటచే, రిటైర్డు అసిస్టెంటు ఇంజనీరు శ్రీ మల్లయ్య గారు అధ్యక్షత వహించిరి. ఈ సమావేశములో శ్రీయుతులు బి సి. హెచ్. రంగారెడ్డి, శ్రీ ప్రేమ్‌రాజ్ యాదవ్, శ్రీ జెవిడె వీరశంకర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ శ్రీ బండారు మాజీక్యం, శ్రీ యాదయ్యగౌడ్ శ్రీయస్ శ్రీరంగ, శ్రీ మొదివి లక్ష్మీనారాయణ మొదలయినవారు తమ తమ సూచనలు చేసిన విదప దిగువ తీర్మానాన్ని ఏకగ్రీవముగా తీర్మానించిరి

జనాభా లెక్కల సేకరణ సందర్భంగా తెలుగువారు తమ మాతృ భాషను నిర్దయంగా వదకటించు కొనవలయు ననియు, హైదరాబాదు సికింద్రాబాదు జంట నగరాలలో వాడ వాడలా ముఖ్యంగా తెలుగేతరులున్న ప్రాంతాలలో జనాభా లెక్కల సేకరణ జరుగు సమయాల్లో కార్యకర్తలు తెలుగువారి జనాభా సేకరణలో ఇతర భాషల వారి ప్రభావము ఏ మాత్రం పడకుండా తగు జాగ్రత్త గైకొనవలయు ననియ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో ముఖ్యంగా ఆదిలాబాదు, నిజామాబాదు, కరీంనగరం, మహబూబునగరం, శ్రీకాకుళం, నెల్లూరు, చిత్తూరు, జిల్లాప్రాంతాల్లోని తెలుగువారంతా ఈ సందర్భంగా అప్రమత్తతతో వ్యవహరించ వలసిందనియు అదేరీతిగా వార్తాపత్రికలవారు, వివిధ రాజకీయ పక్షాలవారు, తగు శ్రద్ధ గైకొనవలసినదిగా విజ్ఞప్తిచేస్తూ ముఖ్యంగా అన్ని రాజకీయపక్షాల వారు ఎన్నికల కార్యక్రమముతోపాటు. ఈ జనాభా లెక్కల సేకరణ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార ప్రబోధ కార్యక్రమాలను నిర్వహించి తెలుగు ప్రజలను జాగరూకులుగా ఉండేటట్లు చూడవలసిందని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది

దీనితోపాటు జనాభా లెక్కల సేకరణ అధికారులు వారికార్యక్రమ సందర్భములో ప్రజలముందు ఈ లెక్కల సేకరణకు సంబంధించిన ప్రశ్నలుకాని, మరే విషయాలుకాని మొదట తెలుగులోనే విచారించవలసినదనియు ఎదుటివారికి తెలుగురానప్పుడే, ఇతరభాషలను ఉపయోగించవలెనని కోరుతూ ఈ మేరకు రాష్ట్ర జనాభా సేకరణ అధికారికి ఈసంబంధవిషాన ఒక ఉత్తరము వ్రాయాలనికూడా తీర్మానించడమైనది.

అంతేగాకుండా తెలుగుసారస్వతమును గూర్చి ఆకాశవాణిలో ప్రసంగించే తెలుగుసోదరులు తమ సారస్వత కార్యక్రమములతోపాటు ఈ జనాభా లెక్కల సేకరణ విషయమైకూడ ప్రజలకు ఆకాశవాణిద్వార మాతృభాషను సరిగా తెలియజేయుటనుగూర్చి ఉద్దేశ పరచ వలసిందిగా తీర్మానించడమైనది.

నాలుగు పార్టీల సంఘటనలో చేరాలని ప్రజాసమితికి సూచన

కల్వకుర్తి, ఫిబ్రవరి 1

కాంగ్రెస్ పరిపాలనలోనే తెలంగాణాకు అన్యాయాలు జరిగిన దృష్ట్యాను, తెలంగాణా ఏర్పాటును కాంగ్రెస్‌పార్టీ వ్యతిరేకిస్తున్నందువల్లను కాంగ్రెస్‌పార్టీ మద్దతు నివ్వలేమని ప్రజాసమితి ప్రకటించాలని కోరుతూ నంయుక్త సోషలిస్టుపార్టీ కల్వకుర్తి తాలూకాశాఖ కార్యవర్గ సమావేశంలో ఆమోదించిన ఒక తీర్మానంలో పేర్కొన్నారు.

ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటును వ్యతిరేకిస్తున్న శ్రీమతి ఇందిరాగాంధీనికూడా ప్రజాసమితి బలపరచరాదని, నాలుగు పార్టీల ఐక్యసంఘటనలోచేరి ప్రత్యేక రాష్ట్రంకోసం కృషి చేయాలని ప్రజాసమితికి ఈ వార్షికాశ విజ్ఞప్తి చేసినది.

ఐక్య సంఘటనకు ప్రజాసమితికి మధ్య ఎన్నికల సర్దుబాట్లు జరుగాలనికూడా వీరు తమ అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు.

దాని ప్రజాసమితిదేసిన నిర్ణయం ఈ ప్రాంతంలో ప్రతిపక్షాలను దెబ్బతీయడానికి తలపెట్టిదేనని ఈ సమావేశంలో ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు.

జగిత్యాల ప్రాంతంలో చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు చర్యలు

మల్యాల, ఫిబ్రవరి 1

తెలంగాణా ప్రాంతములో పెక్కు చిన్నతరహా పరిశ్రమలను శీఘ్రముగా అభివృద్ధి చేయుటకుగాను కేంద్రప్రభుత్వ సహకారముతో రాష్ట్ర ప్రభుత్వము చేపట్టిన ముమ్మరమైన ఉద్యమములో ఒక భాగముగా, కరీంనగర్ జిల్లాలోని మల్యాల జగిత్యాల సమితుల ప్రాంతములోని పెక్కుమంది ఉత్సాహవంతులైన పారిశ్రామికులు జగిత్యాల పారిశ్రామిక విస్తరణాధికారి శ్రీ బి గంగదేవరాజు నాయకత్వమున హైదరాబాద్‌లోని చిన్న పరిశ్రమల సేవాసంస్థను సందర్శించారు

మల్యాల మరియు జగిత్యాల ప్రాంతముల నుండి కనీసము 15 చిన్నతరహా పరిశ్రమలను అక్కడికక్కడే పరిశ్రమల సహాయ డైరెక్టర్ శ్రీ విదాహుస్సేన్. రిజిష్టర్‌చేసారు రిజిష్టరైన పరిశ్రమలలోకొన్ని మసాలాల తయారీ, కొక్కులతయారీ డాంబర్ గోలీల తయారీ. కన్‌ఫెక్షనరీ, పశువులు కోళ్ళకు ఆహారము తయారీ, బిస్కిట్ల తయారీ, బొక్కెనతయారీ, రంపకోత పరిశ్రమ: మిరపపొడి మరియు పసుపుపొడి చేయు పరిశ్రమ పసుపునకు పాలిష్‌చేయు పరిశ్రమలు ఉన్నవి

పారిశ్రామికుల అద్దె కొనుగోలు పరికరాలున్నింటిని అప్పటికప్పుడే తయారు చేసి, పరిశీలించి కొత్తఢిల్లీలోని జాతీయ చిన్నతరహా పరిశ్రమల సంస్థకు సమర్పించడం జరిగింది ఈపారిశ్రామికులందరికి అనువైన పరిశ్రమలను శీఘ్రముగాప్రారంభించుటకుగాన అద్దె కొనుగోలు పద్ధతిపై మెషినరీ (యంత్రసామగ్రి) సరఫరా చేయబడును

శాంతిసేవక సంఘం కార్యవర్గం

హైదరాబాద్, ఫిబ్రవరి 1

నగరంలోని ఇమాంపురలోని "శాంతి సేవకసంఘం" ఎన్నికలు శ్రీ చౌదరి రావోజి అధ్యక్షతన జరిగినవి ఈ క్రిందివారుకార్యవర్గసభ్యులుగాఎన్నికైనారు

అధ్యక్షుడు: ఎమ్. అంజయ్య, ఉపాధ్యక్షుడు: ఎమ్. అయిలయ్య, కార్యదర్శి: డి. జగన్నాథం ఉపకార్యదర్శి, ఎమ్. మంకయ్య కోషాధికారి: ఎ.కిష్టయ్య: ఆర్గనైజింగ్ కార్యదర్శి: ఎమ్ బాలయ్య.

దేవీఉపాసకులు

శ్రీ డి. ఎస్. రావుగారు
(జ్యోతిష్కులు)

వీరు కేవలము ముఖముచూచిగానీ, హస్తము చూచిగానీ మీ భూత, వర్తమాన భవిష్యత్ కాలములను గూర్చి వివరముగా జ్యోతిష్కము చెప్పగలరు మీ వ్యవహారములలో జయము, ఉద్యోగములలో ప్రమోషను. వివాహములు ఆకస్మిక ద్రవ్యలాభము మున్నగు వివరములు తెల్పగలరు ఒక్కసారి సంప్రదించి మీ జీవితాన్ని సుఖవంతము చేసుకొనండి

హోటల్ అయోధ్య
లక్డికాపూల్ ఫోన్ 36971/3
హైదరాబాదు.

మెలొడి ఫిలిప్స్ కోసం
మరియు
ఫిలిప్స్ మెలొడి కోసం
మీ అభిమానమైన
ఫిలిప్స్
రేడియోలు మరియు ట్రాన్సిస్టర్లు
దిగువ అమోదిత డీలరు వద్ద కొనండి
మెలొడి

తాజ్‌మహల్ హోటల్ ఎదుట
అబిడ్స్. హైద్రాబాదు
ద్వారకా హోటల్ బిల్డింగ్స్
లక్డికాపూల్, హైద్రాబాదు
మాపర్‌బజార్ ఎదుట
స్టేషన్‌రోడ్డు, హైద్రాబాదు
స్కిప్పర్
రూ. 415 + టాక్సులు అదనం

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietor of The Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nanda-gopal, L.M.E.E., Editor: Gora Sastry.